ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 13 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 228 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టం

24వేల దిగువకు నిఫ్టీ చేరిక

డాలర్ మారకంతో పడిపోయిన రూపాయి




## ఢిల్లీలో ఫిర్యాదులతో

# కేటీఆర్ హైడ్రామా

### కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ కానున్న రేవంత్

### కేసులను తప్పుదోవ పట్టించే యత్నం

**న్యూఢిల్లీ,నవంబర్12(అక్షరం న్యూస్):**
మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు కెటిఆర్ ఢిల్లీ మెట్లెక్కారు. బిజెపిపై నమ్మకం లేదంటూనే, అదే ప్రభుత్వానికి ఫిర్యాదులు మోసుకెళ్లారు. తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ పదకొండు నెలల రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని ఆయన వలపోస్తున్నారు. ఈక్రమంలో ఢిల్లీకి వెళ్ల అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. మొత్తంగా ఇన్ని రోజులు తెలంగాణకే పరిమితమైన కుంభకోణాల రాజకీయం ఇప్పుడు ఢిల్లీ చేరింది. తెలంగాణకు చెందిన కీలకమైన ముగ్గురు వ్యక్తులు హస్తినలో మకాం వేసారు. ఎవరి పనుల మీద వారు ఢిల్లీ వెళ్లినా రాజకీయ కోణంలో కొంత ఆసక్తి కలుగుతోంది. రాజకీయం ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చెప్పలేం. ఇప్పటికే రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫిర్యాదు చేశారు



## బిఆర్ఎస్ కుట్రలను

# సహించేది లేదు

### కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

### అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం

### అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ

### మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక



**హైదరాబాద్,నవంబర్12(అక్షరం న్యూస్):**
లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..

## నాసిరకం, నకిలీ మెడిసిన్

# తయారీపై నజర్

### కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ

### అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### అధజకారులను ఆదేశించిన మంత్రి దామోదర

**హైదరాబాద్,నవంబర్12(అక్షరం న్యూస్):**
: నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్నిడ్రగ్ కంట్రోల్ అథారిటీ అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను



## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో

# ముగిసిన వాదనలు

### తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు -తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ

**హైదరాబాద్,నవంబర్12(అక్షరం న్యూస్):**
పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు



# జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారం

### మరో బెంచ్‌కు బదిలీ చేసిన సిజెఐ ధర్మాసనం





# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

### పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్

### వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

**న్యూఢిల్లీ,నవంబర్12(అక్షరం న్యూస్):**
రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుధ్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు,



# పోలీసుల అదుపులో 52 మంది

### అధికారులను తరిమికొట్టిన రైతులు

### విచారిస్తున్న పోలీసులు

వికారాబాద్, నవంబర్ 12 : లగచర్ల ఘటనలో 52 మందిని అదుపులోకి తీసుకున్నామని జిల్లా ఏస్పీ నారాయణరెడ్డి తెలిపారు. అధికారులపై



## ఢిల్లీలో ఫిర్యాదులతో

# కేటీఆర్ హైడ్రామా

ఇప్పుడు రేవంత్ రెడ్డి హస్తిన వెళ్లారు. మరోవైపు గవర్నర్ ఢిల్లీ పర్యటన అనేక చర్చలకు దారి తీస్తోంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి హడావిడి చేస్తున్న సమయంలోలోనే సీఎం రేవంత్ రెడ్డి కూడా మగంళవారం ఢిల్లీ పర్యటన ఆసక్తిని రేపుతోంది. దీపావళి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీలో చాలా పెద్ద చర్చ జరుగుతోంది. మరోవైపు త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ అభ్యర్థులను కూడా ఖరారు చేయాల్సి ఉంది. వీటితోపాటు ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు ఏకంగా కేంద్రమంత్రులకే ఫిర్యాదులు కూడా చేసింది. ఇన్ని అంశాలు ప్రచారంలో ఉండగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం ఆసక్తిని కలిగిస్తోంది. కేవలం అధిష్టానం పెద్దలను కలవడానికే ఢిల్లీకి వస్తున్నారని అందరికీ తెలిసిందే. ఈ మధ్య మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి ఏమైనా ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీలో ఉండగానే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఢిల్లీ వెళ్లడం చర్చనీయాంశం అవుతోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేం దుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు దర్యాప్తు సంస్థలు విన్నవించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. ఈ విషయంపై ఇంకా గవర్నర్ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఈ అంశంపై క్లారిటీ కోసం ఢిల్లీ వెళ్లారా లేకుంటే సాధారణంగా వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మొత్తంగా రేవంత్‌పై ఆరోపణలతో తమ తప్పులను కప్పిపుచ్చుకునే భారీ యత్నాల్లో కెటిఆర్ ఉన్నారు. ఆయన ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికే వెళ్లారని మంత్రులు పొన్నం, పొంగులేటిలు ఇప్పటికే ఆరోపించారు.

## నాసిరకం, నకిలీ మెడిసిన్

# తయారీపై నజర్

డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించక పోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు.

ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు

కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించ గలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హాస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వివి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.

కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుధ్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుధ్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది. ఆయన కంటే ముందు డిప్లో రంజన్ శర్మకు బీజేపీ టిక్కెట్టు ఇచ్చింది. రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ నున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం నిలిచిపోయింది. ఝుంఝును, దౌసా, ఖిన్వ్‌సర్, డియోలి-ఉనియారా, సాలంబెర్, చౌరాసి మరియు రామ్‌గఢ్ ఎన్నికలు జరగనున్న స్థానాలు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, నిశ్శబ్ద సమయంలో, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఇంటింటికీ వెళ్లి మాత్రమే, ఓటు వేయమని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్ కూటమికి పరీక్ష లాంటివే.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,నవంబర్12 దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 24వేల దిగువకు చేరింది. ఆసియా మార్కెట్లయిన సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. గత కొన్ని రోజులుగా మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2306 కోట్ల విలువైన షేర్లను విక్రయించడం గమనార్హం. ట్రంప్ విజయం తర్వాత డాలర్ బలపడుతుండడంతో ఇతర కరెన్సీలు బలహీన పడుతున్నాయి. ఈ క్రమంలోనే డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40 స్థాయికి చేరింది. నిరాశజనక త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం లాభాల్లో ట్రేడయినప్పటికీ.. గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా కుంగాయి. సాయంత్రం ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీ మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.436 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 79,644.95 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 78,547.84 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 820.97 పాయింట్ల నష్టంతో 78,675.18 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 257 పాయింట్ల నష్టంతో 23,883.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.40కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్ సేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.29 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2599 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.

## టీటీడి బోర్డు నూతన చైర్మన్ గా ఎన్నికైన రాజగోపాల నాయుడు ని శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన...మంత్రి తుమ్మలనాగేశ్వరరావు.

ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

టీటీడి బోర్డు నూతన చైర్మన్ గా ఎన్నికైన రాజగోపాల నాయుడు ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మలనాగేశ్వరరావు.- ఆ శ్రీవారి సన్నిధిలో దేవదేవుని సేవ చేసుకొనే భాగ్యం పొందినందుకు అభినందిస్తూ, మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఆ తిరుమలేశుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఆ దేవదేవుని సన్నిధికి వచ్చే భక్తులందరికి ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండా చూసుకోవాలని కోరారు. - అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రులు మరియు ప్రజా ప్రతినిధులు నుండి వచ్చే సిఫార్సు లేఖలను ఆమోదించి ఆ దేవదేవుని దర్శించుకొనే భాగ్యాన్ని కల్పించాల్సిందిగా కోరారు.



## జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారం

**న్యూఢిల్లీ,నవంబర్12(అక్షరం న్యూస్):**

:వైకాపా అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సీజేఐ ధర్మాసనం మరో బెంచ్‌కు మార్చింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, విచారణను హైదరాబాద్ నుంచి మార్చాలని తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు గతంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్లపై విచారణ బెంచ్‌ను మార్చింది. సీజేఐ ధర్మాసనంలో జస్టిస్ సంజయ్‌కుమార్ సభ్యుడిగా ఉన్నారు. విచారణ ప్రారంభం కాగానే.. ఈ పిటిషన్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి అని జగన్ తరఫు న్యాయవాది రంజిత్‌కుమార్ తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు కూడా కొంత సమయం కావాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. ఈ క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మి' అనడంతో రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లను మరో ధర్మాసనానికి సీజేఐ బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందు డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

## బిఆర్ఎస్ కుట్రలను

# సహించేది లేదు

అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## పోలీసుల అదుపులో 52 మంది

దాడి ఘటనలో కుట్ర కోణంపై విచారణ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులపై దాడి చేసిన వారిలో సురేష్ కీలకంగా వ్యవహరించారన్నారు. రాజకీయ కోణంలో కూడా విచారణ చేస్తున్నామని, విచారణలో అన్ని తెలుస్తాయన్నారు. కాగా, తమ భూములు గుంజుకునే ప్రయత్నాలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో లగుచర్ల రైతులు తిరగబడ్డారు. ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదని ఏకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహా ఇతర అధికారులపైకి దండెత్తి దొరికినోళ్లను దొరికినట్టు తరిమికొట్టారు. కడా స్పెషల్ ఆఫీసర్, పరిగి డీఎస్పీని చుట్టుముట్టి మరీ చితకబాదారు. దీంతో అర్ధరాత్రి నుంచే పోలీసు బలగాలు భారీ ఎత్తున లగచర్లను చుట్టుముట్టాయి. కరెంటు తీసేసి ప్రతి ఇంటిని జల్లడపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న రిపోర్టర్లు, ఫొటోగ్రాఫర్లను అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటూ చేస్తూ ఎవరిని అనుతించడం లేదు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలో అర్ధరాత్రి నుంచే ఇంటర్నెట్ సేవలు పని చేయడం లేదు. నియోజకవర్గంలోని గిరిజన తండాలు పోలీసుల చక్రబంధంలో విలవిల్లాడుతున్నాయి. మీడియాపై కూడా అంక్షలు విధించారు. అసలు కొడంగల్‌లో ఏం జరుగుతుందోనని లంబాడి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫార్మా క్లస్టర్లు వ్యతిరేకిస్తే ఇంత దారుణమా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో

# ముగిసిన వాదనలు

దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## భవిష్యత్ కమ్యూనిస్టులదే... పోరాటాలకు సిద్ధంగా ఉండండి.

### ...సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.

ఖమ్మం/వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

కేంద్ర ప్రభుత్వాం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో పేదరికం పెరుగుతోందని, మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని, భవిషత్ కాలం కమ్యూనిస్టులేదని, పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సిపిఎం వైరా పట్టణ 15వ మహాసభను స్థానిక కామిసెట్టి కళ్యాణ మంటపం నందు బందేల ఫాల్ నగర్, చిత్తారు నాగమ్మ ప్రాంగణంలో చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం వద్ద నుంచి కామిసెట్టి కళ్యాణ మంటపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొత్తా సీతారామయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ అమెరికా ప్రయోజనం కోసం చైనా వ్యతిరేక వైఖరీని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. మోడీ చెబుతున్నట్టుగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది మంది చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసి, రాజ్యాంగ హక్కులను హరించి మనవాదమును ముందుకు తీసుకొచ్చే మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలో పేద ప్రజలకు, అట్టడుగు వర్గాలకు, దళితులకు, గిరిజనులకు అండగా నిలిచింది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. మోడీ పాలనలో మైనార్టీలపై, దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధర్నా చౌక్లు ఎత్తివేసిందని, యూనియన్లు వద్దని చులకనగా మాట్లాడారని, అధికారం కోల్పోయేసరికి ధర్నాలు, యూనియన్లు గుర్తుకువచ్చాయని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల అహంకారంతోనే ఓటమి పాలైందని, బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పచ్చి అబద్ధాలు ఆడుతూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ పంపులు ప్రారంభించి ప్రాజెక్టు ప్రారంభించినట్లు పత్రికల్లో వార్తలు రాయించుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్రంలో బిజెపి బలపడుతోందని తెలిపారు. ప్రపంచ దేశాలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నాయని అందులో భాగంగానే శ్రీలంకలో నూతనంగా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. జర్మనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులు అత్యధిక సీట్లు గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ దేశంలో కమ్యూనిస్టులకు చరిత్ర ఉందని, ప్రజల కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. భవిష్యత్తులో ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని ప్రజలు సిద్ధంగా ఉండాలని, పోరాటాలను ఆదరించించాలని, కలిసిరావాలని కోరారు.

# ఆర్డిఓకి వికలాంగుల వినతి



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 12 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్డిఓ కి వికలాంగుల సంగం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజాశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైకాల్యలకు చోటు ఎక్కడ? వైకల్య రకాల కోట లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలి అని ఆర్డిఓ ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) తెలంగాణ రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుంది. మంగళవారం మెయిల్, వాట్సాప్ ద్వారా వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజకి వినతిపత్రం పంపించడం జరిగింది. కుటుంబ యజమాని మరియు కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్-1 పారంలో 13వ నెంబర్ కలామ్లో మీరు దివ్యాంగులా అని అడిగారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకాల్యలను గుర్తించింది. సర్వే పత్రంలోని కాలామ్ 13లో కోడ్ నింపడానికి, షెడ్యూల్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారు. హ్యాండ్ బుక్ లో మిగత వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలా 21రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టాకరం. సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైశాల్యలను గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేసింది. సకలాంగులకు, కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వలేదు. గత ప్రభుత్వం వికలాంగుల గురించి ఏనాడు పట్టించుకోలేదు. మార్పు తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విషయంలో గత ప్రభుత్వం బాటలోనే నడుస్తుంది. సర్వే పత్రంలో వికలాంగుల వివరాలు (వైకల్య రకాలు) లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగుల పట్ల వివక్షత తప్ప మరొకటి కాదు. రాష్ట్ర ప్రభుత్వమే వికలాంగుల పట్ల వివక్షత చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక్క కోడ్ ఉండాల్సిన అవసరం ఉంది. 21రకాల వైకాల్యలకు వెంటనే కోట కేటాయించి సర్వే కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్నింటి నర్సింలు, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, మొగుడంపల్లిడివిజన్ మండల అధ్యక్షుడు అశ్వక్, శీను, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ పశుగణన నిర్వహించిన మండల పశు వైద్యాధికారి హర్షవర్ధన్ రెడ్డి

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 12 /అక్షరం న్యూస్**

ఝరాసంగం మండలంలోని జనాభా లెక్క ల మాదిరిగానే పశు సంవర్ధక శాఖ పశు గణన కార్యక్రమాన్ని చేపడుతున్న ఝరాసంగం మండల పశువైద్య కారి డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ తెలిపారు ప్రతీ ఐదేళ్లకు ఒకమారు పశువుల ను లెక్కిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం 21వ అఖిల భారత పశు గణనను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలక మని కేంద్ర ప్రభుత్వ భావిస్తోందని మానవ జీవన శైలిలో శాస్త్ర సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినప్పటికీ అధిక శాతం వ్యవసాయ అనుబంధ రంగంతో జీవనోపాధి పొందుతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభు త్వం ప్రతి ఐదేళ్లకోసారి పశువుల గణన చేపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 21వ అఖిల భారత జాతీయ పశుగణన కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రణాళికలు రూ పొందించరాని. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో పశు గణను పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రారంభించారు. పశుగణనలో మొత్తం 16 జాతులకు సంబంధించిన వివరాలు సేకరించనున్నారు. అదేవిధంగా మండల ఆయా, గ్రామీణ ప్రాంతాల్లోని పలు జాతులకు చెందిన పశు వులు, పెంపుడు జంతువులు, పక్షుల వివరాలను సేకరిస్తారు. తెల్లజాతి, గేదె జాతి పశువులతో పాటు గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులు, గాడిదలు, గుర్రాలు, వీధి కుక్కలు, ఈము, కుందేళ్లు, పిల్లులు, బాతుల వివరాలు కూడా నమోదు చేసుకుంటున్నారు పశుగణనలో ఎన్యుమరేటర్లు కీలకంగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎం శివ కుమార్ స్వామి. ఇ రాములు. కె.కృష్ణ డి.రమేష్ రైతు గొల్ల విట్టల్. రవి. నర్సింలు గాండ్ల కేదార్‌నాథ్ అమర్‌నాథ్ బాగన్న తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పట్ల కోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 12 /అక్షరం న్యూస్**

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రతినిధి అమీర్ అలీ ఖాన్ ఏం ఎల్ సి మీడియా అక్రిడిటేషన్ రూల్స్ తెలంగాణ స్టేట్ యొక్క ప్రత్యేక కమిటీ సభ్యుడు, ఉర్దూ జర్నలిస్టుల సమస్యలు మరియు హై కోర్టు ఆదేశాల అమలుపై వ్రాతపూర్వక ప్రాతినిధ్యం వహించారు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్, శ్రఅమీర్ అలీఖాన్‌తో జరిపిన వివరమైన చర్చలో, కోర్టులో ప్రభుత్వ కౌంటర్ అఫిడవిట్ ప్రకారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌ను రాష్ట్ర మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీలలో చేర్చాలని తెలియజేసింది. అలాగే ఇతర భాషల ఉర్దూ జర్నలిస్టులకు సమానమైన అక్రిడిటేషన్ కార్డుల జారీని అమలు చేయాలి, ముఖ్యంగా మండల స్థాయిలో ఉర్దూ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలను పరిష్కరించాలి, దీనిపై చర్చిస్తూ తెలంగాణ ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్. , టి యు డబ్ల్యు జే యు యొక్క కోర్టు చర్యకు కారణం జీవో 239 యొక్క పెద్ద ఎత్తున సవరణ పురోగతిలో ఉంది మరియు కోర్టు నిర్ణయం రూపంలో పేర్కొన్న సంస్థ యొక్క డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని, కమిటీ న్యాయ ఆధారిత మార్గదర్శకాలను రూపొందిస్తోంది. ఉర్దూ జర్నలిస్టులు మరియు వార్తాపత్రికలు మరియు టీవీ ఛానెల్‌లు త్వరలో ఉర్దూ జర్నలిస్టులు, వార్తాపత్రికలు మరియు టీవీ ఛానెల్‌లకు ప్రయోజనం చేకూరుస్తాయి. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుడు డా.సాజిద్ మెరాజ్, ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ రైసుద్దీన్ ఖాస్మీ, ఉపాధ్యక్షులు న్యాయవాది జమాల్ షరీఫ్, రఫీ జాకీ, మహమ్మద్ రియాజ్ మెదక్ , రాష్ట్ర కార్యదర్శులు మొహసిన్ పాషా, అయూబ్ ఖాన్, సభ్యులు అమీలా మహమ్మద్ సోహైల్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఉస్మాన్ అలీ, మహమ్మద్ కరీముద్దీన్, సయ్యద్ యాసిన్ అలీ, హాఫీజ్ మన్సూర్ అలీ మరియు మహమ్మద్ సయీద్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## కులభోజనాలు వద్దు, వనభోజనాలు ముద్దు...

### పండితులు కామవరపు విజయ మారుతి శర్మ.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ నవంబర్ 3/ అక్షరం న్యూస్:-**

భారతదేశపు హిందూ మహిళలు ఎంతో పవిత్రంగా పూజలు ఆచరించే కార్తీక మాసం మొదలవడంతో తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి కాళ్ల నిండా పసుపు రాసుకుని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకునే సాంప్రదాయం అనాదిగా వస్తున్నటువంటి ఆచారం. కార్తీక మాసం మొదలైన దగ్గర నుంచి అయిపోయేంత వరకు నెల రోజులు కూడా తమ ఇళ్లల్లో ఎటువంటి అపవిత్రత లేకుండా పురుషులు కూడా జాగ్రత్తలు పాటిస్తూ వస్తుంటారు. ఇంతటి పవిత్రత కలిగినటువంటి ఈ మాసంలో మరి ఒక ఆచారం కలదు, అదే సామూహిక వన భోజనాలు. ఇటువంటి వనభోజనాలను, కుల భోజనాలుగా మార్చారనిదమ్మపేట మండల కేంద్రానికి చెందిన వేద పండితులు, దైవజ్ఞగండ పెండేరా,నంది అవార్డు గ్రహీత విజయ మారుతి శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కులభోజనాలనే కార్యక్రమం ఏ గ్రంథాలలో, వేదాలలో కానీ, ఇతిహాసాలలో గాని ఎక్కడ ఉండదని ఈ కుల భోజనాలు కారణంగా సాటి మానవాళిని ప్రత్యేకంగా చూసే ధోరణిలా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## భూసారా పరీక్షలు చేసుకోవాలి

**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 12 /అక్షరం న్యూస్**

న్యాల్కల్ మండలం మెట్లకుంట గ్రామ రైతులకు భూసారా పరీక్షలు మరియు లింగాకర్షణ బుట్టల ప్రదర్శన పైన డి.డి.ఎస్-కె.వి.కె భూసారా పరీక్ష నిపుణులు ఈ.స్వామి గ్రామీణ వ్యవసాయ పని అనుభవ శిక్షణ కార్యక్రమంలో బాగంగా మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీ నుండి వచ్చిన విద్యార్థినిల చేత అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఈ.స్వామి మాట్లాడుతూ... రైతులు విచ్చలవిడిగా మోతాదుకు మించి రసాయన ఎరువులు వేయడం వలన మన భూమిలో పంటకు ఉపయోగ పడే సూక్ష్మజీవులు నిర్జీవం అవ్వడమే కాకుండా, మన భూమిలో పోషక లోపాలు ఎక్కువగా ఏర్పడుతున్నాయని, అంతేకాకుండా భూమిలో ఉదజని సూచిక ప్రభావం కూడా ఎక్కువ అవ్వడం వలన మన పంట దిగుబడులపైన ప్రభావం చూపుతుంది, అందుకే రైతులు పంట కోసిన వెంటనే కానీ పంట వేసే ముందు కానీ భూసారా పరీక్షలు చేసుకొని దాని ప్రకారం ఎరువులు వేసినట్లయితే మంచి దిగుబడులు పొందావచ్చునని అన్నారు . అనంతరం విద్యార్థినిలా చేత రైతులకు అర్థమయ్యే విధంగా పొలం నుండి మట్టి నమూనా సేకరించే విధానం, కంది పంటలో వచ్చే శనగ పచ్చ పురుగు నివారణ లో బాగంగా లింగాకారక్షణ బుట్టల ప్రదర్శన వలన పురుగు ఏ విధంగా నివారించవచ్చునో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో 10 మంది విధార్థినిలు మరియు రైతులు ప్రభాకర్ రెడ్డి, నందిశ్వరరెడ్డి, షరీఫ్, ఇమ్రాన్, జనార్ధనరెడ్డి, బక్కరెడ్డి, నర్సిములు, టీ.శ్రీకాంత్ రెడ్డి, బి. శ్రీకాంత్ రెడ్డి యస్. శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.



## దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర:

### ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 12 / అక్షరం న్యూస్**

జడ్పీహెచ్ఎస్ కొత్తూరు (బి) పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్ట్, ఐడెంటీ కార్డు, బెల్ట్ లను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవాటు చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు అప్పుడే వారు దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తారని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, సిద్దన్న,బాబు,భాస్కర్,ప్రసాద్ బాబు, తారా బాయి,మరియు సునీత పాల్గొన్నారు.

## సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు ప్రారంభం

**సంగారెడ్డి / జహీరాబాద్ / రాయికోడ్ / నవంబర్ 12 /అక్షరం న్యూస్**

రాయికోడ్ సంగారెడ్డి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పరిధిలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతుల నుండి పత్తి కొనుగోలును ప్రారంభించినట్లు జిన్నింగ్ మిల్ మేనేజర్ అమిత్, సీసీఐ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోని కొనుగోలు కేంద్రానికి తెచ్చిన పత్తిలో 8 నుంచి 12 శాతం వరకు మాత్రమే తేమ ఉండాలి. 12 శాతం కంటే తేమ ఎక్కువ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయరు. తేమ 8శాతం ఎక్కువ ఉన్నట్లయితే ధరను తగ్గించి చెల్లిస్తామని. పత్తిపై ఎటువంటి నీరు చల్లరాదు. నీళ్లు చల్లడం వల్ల తేమ శాతం పెరిగి పత్తి రంగు మారి నాణ్యత దెబ్బతింటుంది. సీసీకి ఐ పత్తి తీసుకు వచ్చే రైతులు ఒరిజినల్ రైతు గుర్తింపుకార్డు, ఆధార్ కార్డు, పట్టాదారు పుస్తకం, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ తీసుకు రావాలి అని అన్నారు. ప్రారంభించిన మొదటి రోజు మిల్ కు పత్తిని తీసుకొచ్చిన రైతును జీన్నింగ్ మిల్ మేనేజర్ అమిత్ శాలువా తో రైతును సన్మానించారు. అలాగే పత్తిని డ్రైవర్, సీసీఐ అధికారులకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు.



## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 12(అక్షరం న్యూస్)**

ఓదెల తాసిల్దార్ కార్యాలయాన్ని వికస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రతి గదిని పరిశీలన చేశారు అనంతరం రికార్డులను పరిశీలించారు భూమి రిజిస్ట్రేషన్ ఫైళ్లను పరిశీలించారు అదేవిధంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను తరగతుల పరిష్కరించాలని ఆదేశించారు

## తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను

**మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క, మెమోంటో అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**

మంగళవారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లను ఎన్ఎస్పీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క, మెమోంటో అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నార్సింగి మార్కెట్ కమిటీ సభ్యులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ :**

నార్సింగి మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ చైర్మెన్ గా కోట వేణు గౌడ్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా నియమించిన బాలిరెడ్డి, కుమార్, లక్ష్మి, శ్రీకాంత్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసి వారికి అవకాశం కల్పించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులు మార్కెట్ అభివృద్ధికి చొరవ చూపాలన్నారు. ఈ మేరకు అందరినీ సమన్వయం చేసుకొనిపని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిపై కేసులు

**- పార్టీలు మారిన వారికి పదవులా**

**- ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిపై కేసులు, పార్టీలు మారిన వారికి పదవులు ఇవ్వడం ఏంటని ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు ఎక్కడ ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన కార్యకర్తలకు పదవులు దక్కాయని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం ఎమ్మెల్యే అనుచరులు అయినందున తమకు ప్రాధాన్యతను ఇస్తున్నారా అని మండిపడ్డారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఖండువాను కూడా కప్పుకోని వారికి కూడా డైరెక్టర్ పదవులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు త్యాగం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం బీఆర్ఎస్ నుంచి వచ్చిన వాళ్ళు ఎన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోశారన్నారు. గత బీ అర్ ఎస్ ప్రభుత్వంలో ఎన్నో కేసులు తమపై నమోదయ్యాయని తెలిపారు. ఇంత కాలం కాంగ్రెస్ పార్టీలో ఏం చెప్పాలనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ లో కష్టపడిన నాయకులు అందర్నీ వదిలేస్తారా, తమ అవసరం పార్టీకి లేదా ఆయన ప్రశ్నించారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేస్తాం

**- మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను మణికొండ మున్సిపల్ పరిధిలో ప్రజల సహకారంతో విజయవంతం చేయడం జరుగుతుందని కమిషనర్ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులోని మహల్ నెక్నంపూర్, 9 వ వార్డులోని సాయి రామ్ రెసిడెన్సీ, సైబర్ పార్క్, శ్రీ రామ్ స్వాతి అపార్ట్మెంట్, 10 వ వార్డులోని గ్రీన్ స్పెస్ ఫ్రైడ్ అపార్ట్మెంట్, 11 వ వార్డులోని మై హెూమ్ అవతార్ లోని 8, 9 బ్లాక్ లలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధదికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సిబ్బంది అడిగే వివరాలను ప్రజలు తెలియజేయాలన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, ఏఈఈ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సర్వేలో అవగాహన లేకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం..

**తెలంగాణలో ఉన్నవారిని ఆంధ్ర వారిగా చిత్రీకరిస్తున్న అధికార యంత్రాంగం.**
**అన్ని పథకాలు తెలంగాణా ప్రభుత్వం ఇస్తున్న వారు ఎలా ఆంధ్ర ప్రజలు అవుతారు.**
**అధికారుల అవగాహన లోపం వల్ల లబోదిబోమంటున్న తెలంగాణ కుటుంబాలు..**
**బేషరతుగా అందరికీ కుటుంబ సర్వే చేపట్టాలి**
**బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ ::**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే అధికారుల అవగాహన లేని నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని .బే షరతుగా ప్రజలందరికీ కుటుంబ సర్వే చేయాలని భద్రాచలం మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ డిమాండ్ చేశారు భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీ 19 వార్డులో గత 40 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అన్ని పథకాలు .అన్ని రకాల కార్డులు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు. తెలంగాణలో ఉన్నప్పటికీ తెలంగాణ ఆరోగ్యశ్రీ కార్డులు. తెలంగాణలో ఓటరు గా ఉన్న తెలంగాణలో గృహ జ్యోతి పథకం అమలు అవుతున్నప్పటికీ వీరు తెలంగాణ వాళ్లు కాదు అనే ఉద్దేశంతో అధికారులు ఆంధ్ర వారిగా చిత్రీకరించి కుటుంబ సర్వే చేయకపోవడం వల్ల ప్రజలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని . అదేవిధంగా అప్పటి అధికారులు అట్టి కుటుంబాల ఇంటి వెనక కాలువ తవ్వి అట్టి కాలువ గట్టు నుంచి ఆంధ్ర అని అప్పటి అధికారులు గుర్తించి.. వీరు తెలంగాణ వారని ఆంధ్ర అధికారులుచెప్పడం జరిగిందని. ఇప్పుడు తెలంగాణ అధికారులు వీరు ఆంధ్రా వారు అని చెప్పటం వల్ల ప్రజలు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితి లో ఉన్నారని తక్షణం అధికారులు ఆలోచించి వాటిని న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీగా వారికి ప్రజల పక్షాన ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు..
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ 19 వ వార్డు నాయకులు రాజుదేవర నాగరాజు. గుంజ ఏడుకొండలు. బత్తుల నరసింహులు. మండల నాయకులు అయినాల రామకృష్ణ. కాలనీవాసులు ఉన్నారు

# రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం మరియు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్కూల్ బెంచీలు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 12 /అక్షరం న్యూస్ :**
స్థానిక నన్నపనేని మోహన్ హైస్కూల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం మరియు రోటరీ క్లబ్ భద్రాచలం సంయుక్తంగా నూజివీడు సీడ్స్ వారి ఆర్థిక సౌజన్యంతో స్కూలు విద్యార్థులకు సుమారు 2,50,000/- విలువచేసే స్కూల్ బెంచీలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది విశిష్ట అతిథిగా ఎంఈఓ రమాదేవి స్కూల్ హెడ్మాస్టర్ పులిపాటి రామకృష్ణ అదేవిధంగా నూజివీడు సీడ్స్ సేల్స్ హెడ్ కృష్ణ కిలారు హాజరయ్యారు. రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు దార బాలాజీ మాట్లాడుతూ భద్రాచలం రోటరీ క్లబ్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ కోకపేట్ ఏకం వారు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయటం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త ,రఫీ, మధుసూదన్ రావు, నాగేశ్వర రావు ,వీరయ్య, చైతన్య రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ అజీమ్, సభ్యులు చలపతి, శ్రీధర్ రెడ్డి,, బందు నరసింహ రావు, ఎల్. వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,ఇన్నర్ విల్ సభ్యులు దారా నలిని నూకల రజని అదేవిధంగా స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలకు 'పొదెం' భరోసా

**లక్ష్మీనగరం ఈఎంఆర్ఎస్ స్కూల్ సందర్శన**
**విద్యార్థినిలు, స్టాఫ్ తో ప్రత్యేక సమావేశం**
**ఆర్.సి.ఓకు 'పొదెం' పలు సూచనలు**
**స్టూడెంట్స్ విద్యా ప్రగతికి కృషి సల్పాలి : తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**




**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ :**
దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈ.ఎం.ఆర్.ఎస్ )ను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య , గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె. నాగార్జున రావు తో కలిసి మంగళవారం ఉదయం సందర్శించారు.ఇటీవల ఈ రెసిడెన్షియల్ స్కూల్లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం సంఘటన నేపథ్యంలో శ్రీ పొదెం వీరయ్య గారు ఈ స్కూల్ ని సందర్శించడం గమనార్హం. ఆర్.సి.ఓ శ్రీ కె నాగార్జున రావు ని తీసుకొని ఈ స్కూలుకు వెళ్లి మరీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థినీలతో, స్టాప్ తో విడివిడిగా సమావేశమై శ్రీ పొదెం వీరయ్య గారు అనేక సంఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని కులంకషంగా విని, అనేక వివరాలను ఆయన రాబట్టారు. చదువుకునే పిల్లలు ఇటువంటి సంఘటనలకు పాల్పడటం సరైంది కాదని,పాఠశాల నిర్వహణ తీరులో మార్పులు రావాలని, విద్యా ప్రగతి ధ్యేయంగా ప్రతి ఒక్కరు కష్టంచి పని చేయాలని, ఈ క్రమంలో విద్యార్థినిల యొక్క సమస్యలను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.
పిల్లల విద్య,ఆరోగ్యం పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆర్సీఓకు తెలిపారు. పిల్లలకు యోగ, అనేక మంచి విషయాలకు సంబంధించిన కౌన్సిలింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించాలని సూచించారు. అనారోగ్య బారిన పడిన పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలని, తరచూ వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఉన్నతాధికారులు కూడా తరచూ, విద్యాసంస్థలను పరిశీలించాలని, తద్వారా మెరుగైన విద్యతోపాటు, హాస్టల్స్ నిర్వహణ సజావుగా ఉండేలా దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆర్సిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన సంఘటనలు మరలా పునరావతం కాకూడదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల ఎడ్యుకేషన్ స్కిల్స్ ను పొదెం పరిశీలించారు. పిల్లల రీడింగు, రైటింగ్ స్కిల్స్ ను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆదివాసి సంఘాల నేతలతో కూడా పొదెం ముచ్చటించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఔట్సోర్సింగ్ వర్కర్స్ కు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సంఘీభావం



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 12 /అక్షరం న్యూస్ :**
హాస్టల్ హౌస్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ కు 22 నెలల జీతంబకాయిని చెల్లించాలని భద్రాచలం లోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట గత ఏడవ తారీకు నుండి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. వీరు తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పినపాక ఎమ్మెల్యే ని కూడా కలిసి విజ్ఞాపన పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కానందున నిరాహార దీక్ష కొనసాగుతుంది. వీరి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సంఘీభావంగా ఈరోజు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం వి ఎస్ ఎస్ నారాయణ పాల్గొని వారికి చెల్లించాల్సిన 22 నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరాహార శిబిరానికి హాజరైన భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షులుఎస్ రాజబాబు తదితరులు మాట్లాడారు వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు, ఈ నిరాహార దీక్ష శిబిరానికి భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, రాజబాబు, కోశాధికారి డి కృష్ణమూర్తి. ఐలయ్య. డి ఎస్ ఎన్ రెడ్డి. ఆర్టీసీ నాయకులు మురళీకృష్ణ. సుబ్రహ్మణ్యం. ముత్తయ్య. తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

# కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి పదువులు ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరెడ్డి**
**-నిన్న మొన్న వచ్చిన వారికి నార్సింగి మార్కెట్ కమిటీ పదవులు ఎలా ఇస్తారు.?**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ : మణికొండలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో తాను ఎంతో కీలకంగా వ్యవహరించానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరెడ్డి అన్నారు. గత 27 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి తన సేవలు అందించానని, తనకు ఎలాంటి పదవులు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఒక సర్పంచ్, ఒక ఎంపీటీసీని పార్టీలో కష్టపడి పని చేసిన గెలిపించానని తెలిపారు. అలాంటి తనకు ఒక్క పదవి కూడా ఇప్పటిదాకా దక్కకపోవడం బాధకరమన్నారు. నిన్నగాక మొన్న వచ్చిన వారికి పార్టీ ఖండువా కప్పి పదవులు ఇస్తున్నారని తెలిపారు. ఇందులో ఎవరెవరు ప్రమేయం ఉందో మాకు తెలియడం లేదన్నారు. అందరూ పార్టీని మారిన వాళ్లే ఉన్నారని, ఎవరూ అమాయకులు కాదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేక గత్యంతరం లేని పరిస్థితిలో పార్టీకి సంబంధించిన పెద్దలు బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారని, వారిలో తాము వెళ్లి తిరిగి కాంగ్రెస్‌లో చేరామని వివరించారు. కష్టపడి పార్టీకి పని చేసి పార్టీ పుంజుకునేలా చేసి పార్టీ అధికారం వచ్చేలా చేశామన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, మంత్రులు, చోటామోటా నాయకులు మళ్లీ ఈ పార్టీలోకి వస్తే తిరిగి వారికే పదువులు ఇస్తున్నారని ఆందోళన చెందారు. 30 సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేస్తున్న జ్ఞానేశ్వర్, కస్తూరి నరేందర్, గండయ్య, జయపాల్ రెడ్డిలు ఏమైపోయారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి పార్టీలో కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలన్నారు.

# రాజేశ్వరపురంలో అట్టహాసంగా ప్రారంభమైన..ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ..

**పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుంబుర దయాకర్ రెడ్డి ..**
**సభలో మాట్లాడుతున్న తుంబుర దయాకర్ రెడ్డి ..**
**రాజేశ్వరపురంలో ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ప్రారంభం ..**
**గ్రామీణ క్రీడా సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయం ..**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంబుర దయాకర్ రెడ్డి**




**ఖమ్మం/తల్లాడ నవంబర్ 13( అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి: కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో నాలుగు రోజులపాటు జరగనున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుంబుర దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కార్తీక్ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రతి ఏటా ఆనవాయితీగా ఎద్దుల బలప్రదర్శన పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగ సందర్భంగా నిర్వహించే ఎద్దుల బలప్రదర్శన పోటీలు, ఇతర సంస్కృతిక క్రీడా పోటీలు ప్రతి ఒక్కరిలో మానసిక వికాసాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. గ్రామీణ స్థాయి క్రీడా సాంప్రదాయాన్ని ప్రతి ఏటా కొనసాగించడంలో రాజేశ్వరపురం గ్రామం అగ్రభాగాన ఉంటూ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. కార్తీక పౌర్ణమి నుండి ప్రతి కుటుంబంలో ఆనందం వెళ్ళు విరియయడంతో పాటు ఆరోగ్యం అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, బచ్చలకూరి నాగరాజు, రాజేశ్వరపురం సహకార సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచి, ఎంపీటీసీ పుసులూరి వెంకయ్య, మాజీ ఎంపిటిసి రాసాల కనకయ్య, నామవరపు సత్యవతి, జట్టంగి చంద్రమ్మ, మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నరసయ్య, రూపావత్ ఉమాదేవి, వడ్లమూడి యేసు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ, మాజీ ఉపసర్పంచ్ పోలంపల్లి ఉపేందర్, దండ సత్యనారాయణ, దండ ప్రవీణ్ కుమార్, ఆకుల రామారావు, పిటి రాధాకృష్ణ, దండా వెంకటేశ్వర్లు, దండా రంగయ్య, రెడ్డిబోయిన నవీన్, మొలుగూరి సుధీర్, కూరపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చినవారికి పదవులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. : మణికొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అర్జున్

**కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన విస్మరించడం బాధకరం - అర్జున్**
**బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి నార్సింగి మార్కెట్ కమిటీ మెంబర్లుగా కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము**
**బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరి ఆరు నెలలు కూడా కాకుండానే వారికీ పదవులు ఇస్తారా.?**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 12/ అక్షరం న్యూస్ :**
కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కష్టపడిన నాయకులను విస్మరించడం బాధకరమని మణికొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అర్జున్ వ్యాఖ్యానించారు. మణికొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను విడిచి నిన్న మొన్న కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెట్టడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో పని చేసిన వారిని విడిచి కార్యకర్తలను గాలికి వదిలేయడం ఏంటని ప్రశ్నించారు. పదవులు ఇవ్వడంలో వివక్ష చూపడం సరికాదని, ఎమ్మెల్యే అనుచరులని పదవులు ఇవ్వడం ఏంటని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వాళ్ళు ఎన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోశారన్నారు. ఎన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ కోసం కష్టపడ్డారన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించాలని కోరారు.

## ఖమ్మం మహిళకు అమెరికాలో కీలక బాధ్యతలు

**ఒహాయో రాష్ట్రంలో సలహాదారుగా నియామకం..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరానికి చెందిన రామసహాయం బుచ్చిరెడ్డి, నిర్మల దంపతుల కుమార్తె రామసహాయం రాధిక అమెరికాలోని కొలంబస్‌లో ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.కాగా, రాధికను అమెరికాలో ఒహాయో రాష్ట్ర మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ అడ్వయిజరీ బోర్డు సలహాదారుగా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ మైక్ డివైన్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారని ఆమె తండ్రి బుచ్చిరెడ్డి తెలిపారు.రాధికకు మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామానికి చెందిన రఘురాంరెడ్డితో 2006లో వివాహం జరగగా, ఆయనతోపాటు అమెరికా వెళ్లారు. అక్కడ ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్‌గా చేరి అంచెలంచలుగా కంపెనీలో డైరెక్టర్ స్థాయికి చేరుకున్నారు. 2009 నుంచి వివిధ కంపెనీల్లో ఉన్నత హోదాల్లో పనిచేస్తూ గుర్తింపు తెచ్చుకోవడంతో రాధికకు ఈ అవకాశం వచ్చిందని బుచ్చిరెడ్డి తెలిపారు. 2026 వరకు అమె ఈ పదవిలో కొనసాగుతారని చెప్పారు.

## వన సమారాధాన ఖమ్మం వెలుగుమట్ల జటవీ పార్కులో ఏర్పాటు వన భోజనాల విజయవంతానికి కమిటీల ఏర్పాటు..

**మీడియా సమావేశంలో కమ్మ మహాజన సంఘం నేతలు...**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13( అక్షరంన్యూస్)**
ఖమ్మం కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక మసం సందర్భంగా ఈనెల 24న వన సమారాధాన (వన భోజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమ్మ మహాజన సంఘం నేతలు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల అంచీ పార్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా వనంలోనే వన భోజనాలు పెట్టాలనే ఆలోచనతో విమాత్నంగా ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల అటవీ ఏరులో ఎడమ వన సమారాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా జరిగో ఈ కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరముణులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. వన భోజకాల కార్యక్రమంలో ఈ ఏడాది ఆటపాటలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అలిపారు. అదేవిధంగా గ్రాచీలు కీడలైనటువంటి కబడ్డీ, వాలీబాల్, ఇతరత్రా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖమ్మల నగరం లోని అన్ని ప్రధాన సెంటర్ల నుంచి వెలుగుమట్ల పార్చుకు బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కమ్మ ప్రజాప్రతినిధులం దరిని ఆహ్వానిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. ఈ సమావేశులో నిర్వహకులు మొళ్ల సురేష్ గుడవల్లె నాగేశ్వరరావు, రావూరి సైదబాబు, చంద్ర రాలబాబు, మిక్కిలినేని నరేంద్ర, జట్ల శ్రీను పోట్ల వీరేందర్, సరిపూడి సతీష్, తూము శివ, నెల్లూరి కోటేశ్వరరావు, బోండ్ల సత్యనారాయణ తడితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

౦-ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

౦-రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 7995050789 ఏర్పాటు...జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 12.**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను నిర్వహించాలని,నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సన్న రకాలు, దొడ్డు రకాలకు వేరువేరు కేంద్రాలను ప్రభుత్వ సూచనల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని,అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ ధాన్యాన్ని మ్యాచ్చూర్, వచ్చిన తర్వాత కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా వారికి సూచించాలని, అనంతరం టోకెన్స్ ఇవ్వాలని తెలిపారు, కేంద్రాలలో సరిపడా గన్ని సంచులు, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్, సంబంధిత ఎలక్ట్రానిక్ అన్ని పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, నేరుగా రైతు నే కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆన్లైన్ విధానం ద్వారా రైతు యొక్క వివరాలు నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని షెడ్యూల్ ప్రకారము వెంట వెంటనే తరలించాలని, రవాణా సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు,ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు చేసాము వాటి యొక్క వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ పౌరసరఫరాల శాఖ, డిఆర్డిఓ, ఐకెపి, సహకార శాఖ, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్, విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, మార్కెటింగ్ శాఖ అధికారి, హార్టికల్చర్ ఏడి మరియాన్న, తొర్రూరు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, మండలాల నుండి తాహశీల్దార్ ఏఈవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి-2 ప్రాజెక్టు లో సుమారు రూ.2 లక్షల విలువ గల సిగ్నల్ కేబుల్ చోరీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:**
సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసిపి-2 ప్రాజెక్టు లో 703 స్పెడర్ ఓబీ కన్వేయర్ బెల్ట్ సిగ్నల్ 12-కోర్ కేబుల్ 120 మీటర్లు చోరీకి గురైంది. సుమారు ఈ కేబుల్ విలువ రెండు లక్షలు ఉంటుందని అంచనా. ఈ కేబుల్ ఉన్న పరిసర ప్రాంతాల్లో మూడు షిఫ్టులలో మొదటి షిఫ్ట్ మాత్రం సెక్యూరిటీ సిబ్బందిని విధులకు కేటాయించడం లేదు. మూడు కిలోమీటర్ల దూరం వరకు ఉన్న ఈ కేబుల్ ను పర్యవేక్షించడంలో పర్యవేక్షణ లోపం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పలు కీలకమైన పోస్టులలో సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదని సమాచారం.

# ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్న కుల గణన సర్వే

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా




**నాగర్ కర్నూల్ నవంబర్ 12(అక్షరం న్యూస్ )**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనున్న సర్వే లో అధికారులు అడుగుతున్న సమాచారం వలన ప్రజలు చాలా గందరగోళానికి గురవుతున్నారు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ పేర్కొన్నారు.
మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం లోని కామ్రేడ్ లక్ష్మణా చారి భవన్ లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్వేలో అధికారులు ప్రజలను అడుగుతున్న ఆధార్ కార్డు అలాగే పాన్ కార్డు, పాసు బుక్, రేషన్ కార్డు తదితర వివరాలను సేకరించడం సరైనది కాదన్నారు. సంక్షేమ పథకాలను కోత పెట్టడానికి ఇలాంటివి సేకరిస్తున్నారని ప్రజల్లో తీవ్రమైన ఆందోళన గందరగోళం నెలకొన్నది అని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయలు రైతులకు వారి ఖాతాలలో జమ చేస్తామని చెప్పి ఖరీఫ్ సీజన్ పూర్తికాబడి రబీ సీజన్ ప్రారంభమై విత్తనాలన్ని వేసిన నేటికీ నాయా పైసా రైతుల ధరి చేరలేదన్నారు. తక్షణమే రైతు భరోసా డబ్బులను రైతులకు ఇచ్చి ఆదుకోవాలని రైతు ప్రభుత్వం అని మాటల్లో పత్రికల్లో చెప్పుకోవడం కాకుండా నిజాయితీని చాటుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికి రెండు లక్షల వరకు రుణమాఫీ ఏ రైతుకు కాలేదని లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మాఫీకి కట్టుబడి 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దళితులకు ఇస్తామన్న అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల రూపాయలు అర్హులందరికీ ఇవ్వాలని, దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నిరుపేదలను గాలికి వదిలేసిందని తక్షణం ఇందిరమ్మ కమిటీలు వేస్తున్న ఈ ప్రభుత్వం రాజకీయాల జోక్యం లేకుండా కమిటీలను అన్ని వర్గాల ప్రతినిధులతో ఏర్పాటుచేసి ఇందిరమ్మండ్లు వెంటనే అర్హులందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రంతోపాటు ఉయ్యాలవాడ ఊరకుంట, నాగనూలు చెరువు ఆనుకొని ఉన్న స్థలము ఇతర కుంటలు ఆక్రమణ గురైనాయియని వీటిని ఎన్నోసార్లు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. తక్షణం అధికారులు స్పందించి కబ్జాదారులచెరు నుండి చెరువులు కుంటలను కాపాడాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుల హెచ్ ఆనంద్ జి, వార్ల వెంకటయ్య, కే కేశవ గౌడ్, ఎస్ఎండి ఫయాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల యేసయ్య, టి నరసింహ, విజయుడు, ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను సన్మానించిన టోల్ ప్లాజా సిబ్బంది



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరం నవంబరు) 12:**
మండలంలోని కోమల్ల టోల్ ప్లాజా సిబ్బంది యూనియన్ గౌరవ అధ్యక్షుడువై.కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా సిబ్బంది కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను శాలువాతో పాటు పుష్పగుచ్చం అందించి సన్మానించారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు ఎండి.సమీర్ ఆలీ. ఉపాద్యకుడు తాళ్లపల్లి పృథ్విరాజ్, గడ్డం కరుణాకర్, బండి శ్రావణ్, ఆకునూరి రాజు, నగేష్. ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిడిగొండ ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించిన వెస్ట్ జోన్ డీసీపీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 12 :**
మండలంలోని నిడిగొండలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మంగళవారం సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుద్దేశించి మాట్లాడుతూ దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను పొందాలని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట స్టేషన్ ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ, సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తదితరులు ఉన్నారు.

# అధికారులపై సీ అండ్ ఎండికి ఫిర్యాదు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:**
సమాచార హక్కు చట్టం ద్వారా చేసుకున్న దరఖాస్తుకు సంబం ధిం చిన సమాచారం ఇవ్వకు ండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్న సింగరేణి అధికారులపై సంస్థ సీ అండ్ ఎండి బలరాం నాయక్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు రామగిరి మండలం నాగేపల్లికి చెందిన రామిని గోపాలకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రత్నాపూర్ పంచాయతీ పరిధి రాంనగర్ కు చెందిన ఆల్లెపు శ్రీనివాస్ అనే వ్యక్తి సంబంధిత సింగరేణి అధికారులతో సహకారంతో ఆర్జీ 3 ఏరియాలో నకిలీ సివిల్ కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పొందినట్లు తెలిపాడు. దీనిలో భాగంగా అల్లెపు శ్రీనివాస్ అనే వ్యక్తి ఏ కాంట్రాక్టర్ వద్ద ఎంతకాలం సూపర్వైజర్ గా పని చేశాడో దీనికి సంబంధించిన పూర్తి సమాచారం నాకు సమాచార హక్కు చట్టం ప్రకారం అందించాలని సంబంధిత అధికారులను కోరగా సరైన సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారు అని తెలిపారు. నాకు సరైన సమాచరం ఇప్పించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకున్న శ్రీనివాస్ పై చట్టరీత చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు స్పందించిన సీ అండ్ ఎండీ బలరాం నాయక్ వెంటనే సంబంధిత విజిలెన్స్ అధికారులను ఎంక్వయిరీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఉద్యోగులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

....ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్లో నిరసన




**పెద్దపల్లి ప్రతినిధి నవంబరు 12 అక్షరం న్యూస్**
వికారాబాద్ జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరు శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున భోజన విరామ సమయంలో తమ నిరసనను వ్యక్తం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి నిర్విరామంగా పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఉత్తర్వులను నెరవేర్చడమే ఉద్యోగుల లక్ష్యమని,అటువంటి వారిపై దాడి చేయడం హేయమైన చర్య అని, సర్వేల పేరిట ఉద్యోగస్తులు ప్రజల ఇళ్లలో సర్వే చేస్తుంటే కుక్కల్ని విడిచిపెట్టడం ఉద్యోగులపై దాడి చేయడం చాలా దుర్మార్గమని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపడానికి అనేక మైనటువంటి కార్యక్రమాలు ఉన్నాయని, కానీ ఉద్యోగులపై దాడి చేయడం ఏంటని బొంకూరి శంకర్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం దాడిచేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా పాలన అధికారి శ్రీ కోయ శ్రీ హర్ష ను కలిసి వినతి పత్రాన్ని అందజేసి, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి నివేదిక పంపాల్సింగా కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ జనరల్ తూమ్ రవీందర్, టీజీవో కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొమురయ్య, పట్టణ కార్యదర్శి ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు అనిత, టీజీవోస్ ఆర్గనైజ్ సెక్రెటరీ శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి

ఎఫ్ సి ఐ కార్నర్ లోని షెడ్లను వినియోగంలోకి తీసుకురండి

రామగుండం మాజీ శాసనసభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వీధీ విక్రయ దుకాణ సముదాయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుకోరు కంటి చందర్ గారు అన్నారు. మంగళవారం ఎఫ్ ఎస్ఐ ఐ కార్నర్ వద్దవీధి విక్రయ దుకాణాల సముదాయాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.చిరు వ్యాపారుల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నాటి మంత్రివర్యులు కేటీఆర్ మాంజురు చేసిన 50 లక్షల రూపాయల నిధులతో విధి విక్రయ దుకాణసముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. దుకణాలను వినియోగంలోకి తీసుకురాకపోవడం మూలంగా శిధిలావస్థకు చేరుకుందన్నారు. స్దానిక ఎమ్మెల్యే విధి విక్రయ దుకణాలను కావాల్సిన సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి నాయకులు బుర్ర శంకర్ గౌడ్ పర్వతాలు నారాయణదాసు మారుతి వీరాలాల్ చందు శంకర్ మల్లేష్ కిరన్ జీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మధుమేహంపై అవగాహన కార్యక్రమం



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:**
రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిలో మంగళ వారం మధుమేహం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నెల 13వ తేది అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓసిపి-2 ఉద్యోగులకు నిర్వహించిన ఆరోగ్య అవగాహణ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మ హాజరై మధుమేహం పై అవగాహణ కల్పించారు. దీనిలో భాగంగా మధుమేహం వ్యాధి బారిన పడడానికి గల కారణాలు, అదేవిధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. మధుమేహం ఉన్నవారందరు కూడా క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి, వారి సలహ మేరకు మందులు వాడుతూ, ఆహారనియమాలు పాటించాలని అన్నారు. అదేవిధంగా శీతాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉద్యోగి వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.వి.రామారావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, రామిళ్ళ మనోహర్, అధికారుల సంఘం నాయకులు టి.నాగేశ్వరరావు, భద్రతా అధికారి ఆసిఫ్ యాసిన్, సంక్షేమాధికారి బి.మురళి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐఏఎల్ ఆధ్వర్యంలో నవంబర్ 30, డిసెంబర్.01 న స్టేట్ కాన్ఫరెన్స్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.12/ అక్షరం న్యూస్**
ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో ఈనెల నవంబర్ 30 మరియు డిసెంబర్ 01న హనుమకొండలో తెలంగాణ రాష్ట్ర రెండవ స్టేట్ కాన్ఫరెన్స్ జరగనున్నది. కాన్ఫరెన్స్ కు సంభందించిన వాల్ పోస్టర్స్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు నందు న్యాయవాదులు ఆవిష్కరి ంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర నాయకులు ఉదయ భాస్కర్, మరియు కోటం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, బాబురావు, విజయ్ కుమార్, పోసాని రాధాకృష్ణమూర్తి, మునిగడప వెంకటేశ్వర్లు, ఐఏఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సామంత్, మరియు ఐఏఎల్ జిల్లా మహిళా సహాయ కార్యదర్శి యాస మౌనిక పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ జయంతి సందర్భంగా గ్రంధాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.12/ అక్షరం న్యూస్**
బీచాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి వి.అర్జున్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, పాటకులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. 14వ తేదీన ప్రారంభోత్సవ వేడుక చిన్నారులకు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, 15వ తారీఖున భావంతో కూడిన పద్యాల పోటీ, 16వ తారీఖున వకృత్వపు పోటీ, 17వ తారీఖున పుస్తక ప్రదర్శన, 18వ తారీఖున వ్యాసరచన, 19వ తారీఖున మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మహిళలకు విభిన్న కార్యక్రమాలు, 20వ తారీఖున ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాల కోసం గ్రంథ పాలకురాలు జి మణి మృదుల (9346382604 ,9642600978 )ను సంప్రదించాలని సూచించారు.

## పేదింటి యువతీ వివహానికి బియ్యం- పుస్తె మట్టెలు అందచేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -12(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్మేట రేణుక ఏల్లయ్య రెండవ కూతురు భార్గవి వివహం నేడు జరుగనున్న నేపథ్యంలో గూడెం వాస్తవ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు లకు వారి పరిస్థితి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమ్మటి రాజమల్లు తెలుపగ మంచి మనస్సు తో ఆ నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టేలు చీర పంపియడం తో వారికి అందచేసారు. వీరితో పాటు గ్రామానికి చెందిన పూరం శ్రీనివాస్ రెడ్డి నిరుపేద కుటుంబానికి 50 కిలో ల బియ్యం ,గాడిచర్ల కిషన్ 50కిలోల బియ్యం ప్యాక్స్ డైరెక్టరు గాడిచేర్ల రామచంద్రము 25 కిలోల బియ్యం యువతి కుటుంబానికి అందచేశారు కుటుంబ సభ్యులు వారికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ గాడిచర్ల రామచంద్రం చిలివేరి స్వామి,కొమ్మెట శ్రీనివాస్, మద్దికుంట పోచయ్య, పొన్నాల లింగం, బొమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద యువతీ వివాహానికి బియ్యం అందచేత



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -12(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో నిరుపేద యువతి వివాహానికి తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం , గ్రామ మాజీ ఆరో వార్డు సభ్యుడు ఊరడి రాజు యువతీ కుటుంబ సభ్యులకు అందచేశారు. కుటుంబికులు వారికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గున్నాల రమేష్ గౌడ్ బనుక నాగరాజు యాదవ్ బోయలింగం తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో ప్రైమరీ విద్యార్థులతో లీడ్ కాన్ఫరెన్స్......

## విశ్వభారతిలో సైన్స్ ఫెయిర్... సైన్స్ ప్రదర్శనశాల..








**జ్యోతి నగర్ నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక ఎన్టిపిసి విశ్వభారతి హై స్కూల్లో మంగళవారం ప్రైమరీ క్లాస్ అయినటువంటి ఫస్ట్ క్లాస్ నుండి ఫిఫ్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులచే గొప్ప సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.
ఇందులో ప్రస్తుతం వారు నేర్చుకున్నటువంటి ప్రతి సబ్జెక్టు నుండి కొన్ని అంశాలను సెలెక్ట్ చేసుకుని అందులో కొన్ని అంశాలు వర్కింగ్ మోడల్స్ మరికొన్ని అంశాలు నాన్ వర్కింగ్ మోడల్స్ గా విభజించుకొని వాటికి అనుగుణమైన అవసరమైన ప్రతీది ఏర్పరచుకొని చాలా ఎక్కువ సంఖ్యలో సైన్స్ ఎగ్జిబిట్స్ వారి తల్లిదండ్రుల సహాయం తీసుకొని తయారు చేసి ఈ రోజు స్కూలుకు తీసుకు రావడం జరిగింది..... ఈ కార్యక్రమంలో కొన్ని ఇంగ్లీష్, కొన్ని మ్యాథమెటిక్స్, కొన్ని సైన్స్, మరికొన్ని సోషల్ సబ్జెక్టులో నుండి తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించినటువంటి అంశాలను గమనిస్తూ చాలా గర్వంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు ... దాదాపుగా 4 వందల సైన్స్ ఎగ్జిబిట్స్ ఈ ప్రదర్శనలో పార్టిసిపేట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి అంతర్ జ్ఞానాన్ని బయటికి తీయడం అనేది కేవలం ప్రాక్టికల్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని దీని ద్వారా పిల్లలు తమ నేర్చుకుంటున్నటువంటి సబ్జెక్టులో మరింత నైపుణ్యాన్ని సాధించడానికి అవకాశం ఉంటుందని ఈ చిన్న సైన్స్ ఎగ్జిబిట్ చేసినటువంటి విద్యార్థులు రేపు రాబోయే 20 సంవత్సరాలలో గొప్ప శాస్త్రవేత్తలుగా మారడానికి అవకాశం ఉంటుందని వారిని ఆ దిశగా తీసుకెళ్లడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామని పేరెంట్స్ కు సూచించారు.
ఈ కార్యక్రమంలో లీడ్ కోఆర్డినేటర్ సునీత మేడం ను ఈ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిట్స్ తయారు చేయడానికి సూచనలు ఇచ్చినటువంటి అధ్యాపక బృందాన్ని మరియు గత వారం రోజుల నుండి ప్రాక్టికల్ గా ప్రిపేర్ చేస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్ మరియు ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల జీవితాల్లో చీకటి మయం చేసింది ఎన్టీపీసీ యాజమాన్యం

**భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతోంది -మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంటి చందర్**

**జ్యోతి నగర్ నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



దేశానికి వెలుగుల అందించేందుకు తమ భూములను త్యాగం చేసిన ఎన్టీపీసీ భూ నిర్వాసితులకు ఎన్ టి పి సి యాజమాన్యం అన్యాయం చేసిందని వారి జీవితాలను చీకటిమయం చేసిందని రామగుండం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొరకండి చందర్ అన్నారు. మంగళవారం ఎన్టిపిసి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఎన్టిపిసి నిర్మాణం కోసం తమ భూములను ఇచ్చిన భూనిర్వాసితులకు ఇప్పటివరకు ఎన్టీపీసీ యాజమాన్యం చేసింది ఏమీ లేదని... ఉద్యోగ కల్పనలో అభివృద్ధి లో ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని అన్నారు. 1978 లో ప్రారంభమైన ఎన్టీపీసీ 1985 నాటికి 2 వేల ఒక వంద యూనిట్ల ఉత్పత్తికి చేరుకుందన్నారు. 2014 సంవత్సరంలో ఈ ప్రాంతంలో 10 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసిందని చెప్పారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకుయజమాన్యం చేసింది శున్యం అన్నారు. 2400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం కోసం యాజమాన్యం ఈనెల 29వ తేదీన నిర్వహించ తలపెట్టిన పబ్లిక్ హియరింగ్ కు ముందే నిర్వాసీతులకు సి ఎస్ ఆర్ నిధులు ఎంత కేటాయించారో.. ఈ ప్రాంత యువతకు ఎంతమంది ఉద్యోగ అవకాశం కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల పిల్లలకు కె.జీ.నుంచి పి.జి వరకు కార్పోరేట్ విద్యను అందించేందుకు ప్రత్యేక విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ఈ పాఠశాలలో భూ నిర్వాసీతుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు. ఎన్టిపిసి విధానాలు నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ పబ్లిక్ హియరింగ్ కు ముందే నిరసన కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. యజమాన్యం నిర్వాసితులకు న్యాయం చేసి రాక వారి పక్షాన ఉంది పోరాడుతామని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి నాయకులు బుర్ర శంకర్ గౌడ్ పర్వతాలు నారాయణదాసు మారుతి వీరాలాల్ కె విచందు శంకర్ మల్లేష్ కిరన్ జీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయం వైపు జిల్లా యంత్రాంగం ఉంటుంది...

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 12.**
న్యాయం వైపే జిల్లా యంత్రాంగం ఉంటుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ముందుంటుందని,వారి సంక్షేమం కోసం అన్ని విభాగాలు పనిచేస్తాయని అన్నారు. జిల్లాలోని మహబూబాబాద్, తొర్రూరు డివిజన్లో మొత్తం (46)ఎస్సీ ఎస్టీ కేసులకు ప్రభుత్వం తరఫున వారికి 11 లక్షల 75 వేల రూపాయల నష్టపరిహారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యుల కోరిక మేరకు ప్రతినెల డివిజన్ కేంద్రాలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని, ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ విభాగం తరఫున ఎస్సీ ఎస్టీలకు అండగా ఉంటామని గ్రామస్థాయిలో క్షేత్రస్థాయిలో వారిపై దాడులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు సేఫ్టీ ఎస్సీ ఎస్టీల సంక్షేమం మీద ప్రత్యేక కళాజాతులతో ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో (147) కేసులు నమోదయ్యాయనీ వివిధ కారణాలవల్ల (22) కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు జిల్లాకు రానున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నర్మదా తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్ , కృషణవేణి,సైదా నాయక్ డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సభ్యులు నరసయ్య, సంజీవరావు, కిషన్ నాయక్, అశోక్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ న్యాయ విజ్ఞాన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, రాధిక జైష్వాల్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -12(అక్షరం న్యూస్ )**
వ్యవసాయ రంగంలో నెలకొనే సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ విజ్ఞాన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, రాధిక జైష్వాల్ అన్నారు మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ శాఖ, న్యాయ శాఖ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పని చేసి రైతులకు న్యాయం జరిగేలా చేయడమే వ్యవ సాయ న్యాయ సలహా కేంద్రాల ముఖ్య ఉద్దేశ మన్నారు. ఈ కేంద్రాల ద్వారా రైతుల భూ వివాదాలు ఇతర న్యాయ పరమైన సమస్యల పరిష్కారం కోసం ప్యారా లీగల్ వాలంటీర్లను నియమించినట్టు వారు చెప్పుకొచ్చారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు రైతులు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలనీ, ఎవరికైనా నకిలీ విత్తనాలు అమ్మినా, మోసానికి పాల్పడిన న్యాయ సలహా కేంద్రంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని, ఎటువంటి న్యాయ పరమైన సమస్యలు ఎదురైనా ఈ వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు పలువురు రైతులు కోతుల బెడద వల్ల కూరగాయలు పండ్ల తోటలు పెంచలేకపోతున్నామని వారి దృష్టికి తీసుకువచ్చారు అడవి శాఖ అధికారుల సమన్వయంతో సమస్య పరిష్కారం చేసుకోవాల్సిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పిపి పెంట శ్రీనివాస్ ముస్తాబాద్ ఎస్ ఐ చిందం గణేష్ లోకార్డ్ సభ్యులు వేణు ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ ఈవో రమేష్ ఏ ఈ ఓ లు కీర్తన, రేవతి, మౌనిక, డిఎల్ఎస్ఏ పారా లీగల్ వాలంటీర్లు సంతోష్, రఘువీర్, రైతులు పాల్గొన్నారు.

# కుల గణనను పరిశీలించిన ఎంపీడీఓ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం బేగంపేట గ్రామంలో జరుగుతున్న సామాజిక సర్వే పనులను ఎంపీడీఓ బద్రి.శైలాజ రాణి పరిశీలించారు. కుల గణన సర్వే లో పూర్తి వివరాలు అందించాలని ఆమె కోరారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ దేవరకొండ ఉమేష్, పంచాయతీ సెక్రటరీ పెంచాల.రత్నాకర్ ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి పెద్దపెల్లి జిల్లా నవంబర్ 12 అక్షరం న్యూస్**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో గడ్డం కనకయ్య కు గ్రామస్తులందరూ కలిసి మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల కనుకయ్య భార్య, అత్త ఊహించని రీతిలో విద్యుత్ ఘాతంతో వెలబడిన మంటల్లో ఆహుతి అయ్యారు. ఈ క్రమంలో పల్లె ప్రతిమ పీవీరావు,అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్ ,చిట్టవెన రాజేశం వేముల రాజు,మార్గం శ్రీధర్,బల్లి శ్రీనివాస్,బండారి రమేష్, ఇప్పకాయల శివ, ఇజ్జగిరి రాజు,వడ్లకొండ మధుకర్, కట్ట. భరత్,డాక్టర్ ఎలబోయిన.మొగిలి,ఒర్రె పవన్ కళ్యాణ్, నర్రా గణేష్, కట్టేకోల సాయి ఆశడపు ఓదెలు,బుద్దే సురేష్,అల్లేపు కళ్యాణ్,మిట్టం దేవరాజ్, కోదురుపాక సాయి,నూనె శ్రీకాంత్ లు కలిసి తమ వంతుగా జమచేసిన రూ.13,516/- ల నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి సారయ్య, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్, సోమరపు కనకయ్య, పిట్ల రవి, ఓడ్నాల రాధాకృష్ణ, సముద్రాల తిరుపతి,సమ్మెట శ్రీకాంత్, ఇరవేన రాములు,విపిఆర్ విజయ్, పెయ్యాల రమేష్, లింగయ్య,పుష్ప,బల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం కోసమే మెగా మెడికల్ క్యాంపు

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 12 అక్షరం న్యూస్**
మున్సిపల్ కార్యాలయంలో మాక్స్ క్యూర్ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమని మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఉదయం నుండి సాయంత్రం వరకు మా సఫాయి కార్మికులు రోడ్ల వెంబడి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న సందర్భంలో వారి ఆరోగ్యం కోసం కరీంనగర్ మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ వారిచే మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో అన్ని విధాల రక్త పరీక్షలు ఈసీజీ మరియు టుడి ఇకో వంటి గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పిటల్ యాజమాన్యానికి వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ డా దీక్షిత్ టెక్నీషియన్ బాలు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## హాస్టల్స్ మరమ్మత్తుల ప్రతిపాదనలు సమర్పించాలి .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### హాస్టల్స్ లో నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలి

### పెద్దపల్లి జిల్లాలో బీసీ ,ఎస్సీ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -12 అక్షరం న్యూస్**
జిల్లాలో ఉన్న ఎస్సీ ,బీసీ సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ గురుకులాలను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి జిల్లాలో బీసీ ,ఎస్సీ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, జిల్లాలో ఉన్న ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ గురుకులాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేయాలని, అక్కడ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు పరిశీలించాలని, హాస్టల్స్ లో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు అవసరమైన ఇతర మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారుచేసి నవంబర్ 20 నాటికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పిల్లల భోజనంలో వాడే కూరగాయల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వార్డెన్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించేలా చర్యలు

**ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్**
**వికారాబాద్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలి**
**లివికారాబాద్ ఘటన పై నిరసన కార్యక్రమాలు**
**నిర్వహించిన జిల్లా రెవెన్యూ సిబ్బంది**
**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -12 అక్షరం న్యూస్**





రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా లిట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ మాట్లాడుతూలి , వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. లిట్రెస్సా అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూలి, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కోడా ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది పై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరఫున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపోరాటాలతోనే పార్టీకి జనాదరణ

**పాల్వంచ మండలంలో మరింతగా పార్టీని విస్తరించాలి....పోడు భూముల పట్టాలకోసం మరో ఉద్యమం చేపడదాం....**
**పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ....**
**గ్రామ గ్రామాన సిపిఐ వందేళ్ల ఉత్సవాలు జరుపుకుందాం సీపీఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కె.సాబీర్ పాషా**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.12/ అక్షరం న్యూస్:**




మండలంలో మరింతగా సీపీఐ నీ విస్తరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం గుండాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాపోరాటాలతోనే మండలంలో రోజు రోజుకు సీపీఐ కి జనాదరణ వస్తుందిని అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ద్రుష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. పోడు భూముల సమస్యను పరిష్కరించకుంటే కోసం మరో ఉద్యమం చేపడతామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీను, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ మండల అధ్యక్షకార్యదర్శులు అన్నరపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, కొత్త సురేష్, వేములపల్లి శ్రీను, జకరయ్య, కొంగర అప్పారావు, జక్కుల లింగేశ్వర్, ఎల్లంకి శివరావు, మాజీ ఎంపీటీసీ ఉంద్రతి శ్రీను, గురుమూర్తి, ఖాసీం, గురవయ్య, వెంకట ముత్యం, మాజీ సర్పంచులు భూక్య విజయ్, మాలోత్ హరి, సపవట్ వెంకటరమణ, జర్పుల మోహన్, బాదావత్ శ్రీను, శెట్టి ప్రసాద్, అమృత రావు, వజ్జా వాసు, మేరమ్మ, రంజిత్, సిహెచ్ శ్రీను, ఎర్రగడ్డ ప్రభాకర్, కృష్ణ, రమేష్, లచ్చిరాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలవస్థలో ఉన్న సూపర్ బజార్ షాపింగ్ కాంప్లెక్స్ పునఃప్రారంభించాలి

**కొత్తగూడెం ఏరియా జీఎం శాలేం రాజు ను కలిసి వినతిపత్రం అందజేసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్: ఎం.డి రజాక్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.12/ అక్షరం న్యూస్**
కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం నందు శిథిలవస్థలో ఉన్న సూపర్ బజార్ షాపింగ్ కాంప్లెక్స్, బ్యాంక్ మరియు పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలేం రాజు ను కలిసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీకే.7 మైన్ ఓసిపి, త్వరగా ప్రారంభించాలని కోరారు. రామవరం పరిసర ప్రాంతాలలో ఉంటున్న సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు మరియు సింగరేణి సంస్థ మీద ఆధారపడి ఉన్న ఇతర కుటుంబాలు బ్యాంకుకు పోవాలంటే కొత్తగూడెం లేదా రుద్రంపూర్ వెళ్లాల్సి వస్తుంది, రామవరం లోని వ్యాపారులు మరియు చిరు వ్యాపారస్తులు ఇబ్బందు లకు గురవుతున్నారు, ఏ వస్తువు కావాలన్నా కొత్తగూడెం వెళ్లి కొనుక్కోవాల్సిన అవసరం వస్తున్నదని, కావున బ్యాంకు మరియు షాపింగ్ కాంప్లెక్స్,సూపర్ బజార్ వచ్చినచో రామవరం పూర్వపు వైభవాన్ని తీసుకు రాగలరని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ద్వారా వారిని కోరడం జరిగింది. దీనికీ జీఎం సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శిలు యం.డి. సత్తార్ పాషా,శనిగరపు కుమార్,సి హెచ్ సాగర్, బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య,నాయకులు గౌస్,రమాకాంత్, ఈశ్వర్, మహేష్,మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేకు అందరూ సహకరించండి

### మంథని డీఎల్పీఓ సతీష్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:**
ప్రభుత్వ కుల గణన సర్వేకు అందరూ సహకరించలనిమంథని డీఎల్పీఓ కొమ్మెర.సతీష్ అన్నారు.రామగిరి మండలంలోని నవాబ్ పెట, బేగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ప్రతిరోజు సర్వేలో 15 ఇండ్లకు తగ్గకుండా సర్వే జరగాలని ఆదేశించారు. సర్వేపై తగు సూచనలు ఎనిమినేటర్లకు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు పెంచాల.రత్నాకర్, అంకతి శ్యామ్ ప్రసాద్ లు పాల్గొన్నారు. అదేవిధంగా 15 గ్రామపంచాయతీలో సర్వే వేగవంతంగా జరుగుతుంది.ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

## వైస్ చేర్మెన్‌కు సన్మానం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -12(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం పోతుగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో చీకోడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ డాక్టర్ నర్సింలు. బొకే అందచేసి శాలువ తో సన్మానించారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తు లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ సన్మాన కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి ప్యాక్స్ డైరెక్టర్లు కరెడ్ల కొండల్ రెడ్డి ఏళ్ల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సత్యం గౌడ్ పాల్గొన్నారు

## ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికులకు కూడా గిఫ్ట్ స్వీట్లు పంపిణీ చేయాలి

జ్యోతి నగర్.(రామగుండం) పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టిపిసి విద్యుత్ సంస్థ 50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా అందులో భాగస్వామ్యులైన కాంట్రాక్ట్ కార్మికులకు గుర్తింపుగా గిఫ్ట్ మరియు స్వీట్స్ పంపిణీ చేయాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు మెమోరాండం ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎన్టిపిసిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ మాట్లాడుతూ రామగుండం ఎన్టిపిసిలో 3500 మంది కాంట్రాక్టు కార్మికులు విద్యుత్తు ఉత్పత్తిలో భాగస్వాములై,దేశంలోనే ఎన్టిపిసి అగ్రగామి సంస్థగా గుర్తింపు పొందడంలో తమ వంతు పాత్ర పోషించి, సంస్థకు ఎన్నో అవార్డులు, రివార్డులు తీసుకురాగలిగారని,కాంట్రాక్టు కార్మికులు ఈ సంస్థను పురోగతి వైపు తీసుకు వెళ్ళడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఎన్టిపిసి విద్యుత్ సంస్థ 50 సంవత్సరాల సంబరాలు మరియు రైసింగ్ డే జరుపుకుంటున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు గిఫ్ట్ మరియు స్వీట్స్ పంపిణీ చేయాలని యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. యూనియన్ అధ్యక్షుడు గిట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, ఎండి యాకూబ్, కే రాజకుమార్ పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా సీతారాం నాయక్ తిరిగి ఏకగ్రీవ ఎన్నిక...



మహబూబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 12.

సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా బానోత్ సీతారామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ 14వ జిల్లా మహాసభలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శిగా తిరిగి భారత్ సీతారాం నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో రాజకీయంగా రాజీపడని నాయకుడిగా ఎర్రజండే ఊపిరిగా ఉండాలని,నీ పోరాట పటిమ కు జైలు గోడలు సైతం నీకు బానిసైపోయాయితోడేళ్ల మందల ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఒకటే ఒక్కటై..నిన్ను చుట్టు ముడితే, సింహముల గర్జించి ఎన్నో విజయాలను సాధించావు,తొడగొట్టి సవాల్ చేసి బరిలో నిలబడ్డ నీ తెగింపుకు సలాం.గుంట నక్కలు ఊళలు వేస్తూ వస్తే ఎదిరించి గర్జించి నిలబడ్డావు ఒక ప్రజా ఉద్యమ నౌకలాపట్టణంలో ని సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరుకు సై సై. అని ముందుకు సాగాలని సీతారాం నాయక్ ఎన్నిక పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు ఉద్యమ అభినందనలు తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి సీతారాం నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతర శ్రమజీవిక కృషి చేస్తానని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల్లో పార్టీ బలపడేందుకు తన వంతుగా పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ నాయకులు ఉంచిన నమ్మకాన్ని బొమ్మ చేయకుండా పనిచేస్తానని తెలిపారు.

## నర్సాపూర్ లో అమృత్ 2.0 పనులు షురూ.... పర్యవేక్షిస్తున్న చైర్మెన్ అశోక్ గౌడ్





మెదక్ బ్యూరో, నర్సాపూర్, నవంబర్13 (అక్షరం న్యూస్):

మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీలో అమృత్ 2.0 లో భాగంగా నర్సా పూర్ పట్టణ అభివృద్ధికి 12 కోట్ల నిధులతో మంచినీటి సరఫరా నిర్వహణ నిమిత్తం రెండు ట్యాంకులు నిర్మాణం చేసేందుకు స్థల పరిశీలన చేశారు.మంగళవారం నర్సాపూర్ పురపాలిక చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, ప్రజారోగ్య విభాగం డిప్యూటీ ఇంజనీర్ కృష్ణమోహన్, పురపాలిక అసిస్టెంట్ ఇంజనీర్ కిష్టయ్య , అసిస్టెంట్ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, కాంట్రాక్టర్ సల్మాన్ రాజ్, వార్డు కౌన్సిలర్లు శ్రీ ఎరుకలి యాదగిరి, సంఘసాని సురేష్, పురపాలిక వార్డు అధికారులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళీమోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ భూపాల్, పురపాలక సిబ్బంది కలిసి పర్యవెక్షించారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- పేకాట ఆడుతున్న 09 ముగ్గురు వ్యక్తులను పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు
- పరారిలో మరో ఇద్దరు



రూ 71,690/- నగదు, 09 సెల్ ఫోన్లు, 04 బైక్ లు స్వాధీనంలి

జ్యోతి నగర్ (ఎన్ టి పి సి) పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింగి రెడ్డి పల్లి గ్రామం శివారు ప్రాంతం సమీపంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ తో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది వ్యక్తులను మరియు 71,690/- రూపాయల నగదు, 09 మొబైల్ ఫోన్లు, నాలుగు బైక్ లు, పేక ముక్కలు పట్టుకున్నామని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.మరో ఇద్దరు పారిపోయినారు అని పేర్కొన్నారు.లిపట్టుబడిన వారి వివరాలులి1.గాండ్ల సంపత్ %ం/శీ% మల్లయ్య, 35సం,, కులం -కాపు, %తీ/శీ%. సింగారెడ్డిపల్లె.2. గుర్రాల తిరుపతి %ం/శీ% గట్టయ్య, 47సం,, కులం - తెనుగు, %తీ/శీ%. గుంజపాడుగు.3.మహమ్మద్. జహంగీర్ %ం/శీ%. హుస్సేన్, 39సం,, కులం-ముస్లిం, %తీ/శీ%. చందనపూర్, రామగిరి (%ఎ).%4.బీరుక సమ్మయ్య %ం/శీ% మల్లయ్య, 46సం,, కులం - ముదిరాజ్, %తీ/శీ%. సింగారెడ్డి పల్లె.5.బీరుకా రమేష్ %ం/శీ% రాజయ్య, 38సం,, కులం - తెనుగు, %తీ/శీ%. సింగారెడ్డి పల్లె.6. మహమ్మద్ రఫీ %ం/శీ%. అంకుష్, 44సం,, కులం - ముస్లిం, %తీ/శీ%. తిలక్ నగర్, గోదావరిఖని.7.కాశిరెడ్డి నరసింహులు %ం/శీ% ఆగయ్య, 43సం,, కులం - గౌడ్, %తీ/శీ% తిలక్ నగర్, గోదావరిఖని,8.తోడేటి రమేష్ %ం/శీ% సాయిలు, 30సం,, కులం -గౌడ్, %తీ%/ఓ సింగారెడ్డిపల్లె,9.తోడేటి శ్రావణ్ %ం/శీ% సాయి లు, 31సం,, కులం -గౌడ్, %తీ/శీ%. సింగారెడ్డిపల్లె,లిపరారిలో ఉన్న వారు.. 10..ఉదర తిరుపతి %ం/శీ% శంకరయ్య, 34సం,, కులం -తెనుగు, %తీ/శీ% గుంజపడుగు.11. కోనాటి సత్యనారాయణ %ూ/శీ% సత్తయ్య, 32సం,, కులం - పూసల, %తీ/శీ% సింగారెడ్డిపల్లెపట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, నాలుగు బైక్ లు, సెల్ ఫోన్లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ వారికీ అప్పగించారు.

## గుంటూరు పల్లిలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

**యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోయాలి..**



రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

జ్యోతి నగర్ (ఎన్ టి పి సి) నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. పాలకుర్తి మండలం గుంటూరుపల్లి మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు.లిఈసందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపు సకాలంలో జరిగేలా చర్యలు...!

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
- ధాన్యం తరలింపు వాహనాలు ఎక్కడ 6 గంటల మించి ఉండవద్దు
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేయాలి.
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 12 (అక్షరం న్యూస్):

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం, రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలింపు తదితర అంశాల పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 1488 మంది రైతుల నుంచి 107 కోట్ల 86 లక్షల విలువ చేసే 46 వేల 490 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 336 మంది రైతులకు 995 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 2 కోట్ల 30 ఒక లక్ష నిధులు చెల్లించామని తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంలో రాష్ట్రంలోనే సిరిసిల్ల జిల్లా 5వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు లేదా ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టం పోయే అవకాశం ఉందని , ఈ నేపథ్యంలో ధాన్యం తరలింపు అలసత్వం వహించ వద్దని అన్నారు. ధాన్యం తరలింపు కోసం ఎక్కడ వాహనాల సమస్య ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర వాహనాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ధాన్యం తరలింపు కేటాయించిన వాహనాలు ఎక్కడ 6 గంటల కంటే ఎక్కువ ఆగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు ధాన్యం దింపడంలో ఎక్కడైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే ఇంటర్మీడియట్ గోదాములకు ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తరలింపు వాహనాలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు. 300 క్వింటాళ్ల ధాన్యం కంటే అధికంగా కొనుగోలు చేసిన కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా ధాన్యం డబ్బులు లభించేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు.గంభీర్ రావు పేట్, ఇల్లంతకుంట, ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట, తంగాళపల్లి మండలాల్లో రైస్ మిల్లులకు ఇంచార్జి కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ,డి.ఆర్.డి. ఓ. శేషాద్రి , డి.సి.ఎస్.ఓ. వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై రజిత, డి.సి.ఓ. రామకృష్ణ , డి.ఎం.సి. మెప్మ రాజేశం , డి.సి.ఎం.ఎస్. సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు...!



జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 12 (అక్షరం న్యూస్):

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పలు వైద్య పోస్ట్ లు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ప్రాంతీయ ఆసుపత్రిలోని సర్జన్, ఫిజీషియన్, పిడియాట్రీషియన్, గైనకాలజిస్ట్, మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఫిజీషియన్, గైనకాలజిస్ట్ పోస్టులకు అభ్యర్థులు గైర్హాజరు కాగా, మిగిలిన పోస్టులకు అర్హులైన వారిని ఎంపిక చేసినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎంహెచ్ఓ డా.వసంత రావు, డీసీహెచ్ఎస్ డా.పెంచలయ్య, డీఎస్సీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో గెలుపొందిన వారికి బోడేపూడి ట్రస్టు ద్వారా 10,000 రూపాయలను అందజేసిన బోడేపూడి రాజా ...

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా : నేలకొండపల్లి మండలం , రాజేశ్వరపురం గ్రామము లో పాలేరు శాసన సభ్యులు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో... రైతు సంబరాలు ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన లో నాలుగో స్థానంలో గెలుపొందిన వారికి 10,000 రూపాయలను ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా బోడేపూడి ట్రస్టు ద్వారా అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , జిల్లా నాయకులు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## విద్యార్థుల ప్రత్యేక పర్యవేక్షణలో వీరి సేవలు బేష్..




ఖమ్మం/వైరా నవంబర్ 12 ( అక్షరంన్యూస్)
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంక్షేమ బాలికల గురుకులంలో జరుగుతున్న 10వ జోనల్ స్థాయి జొనల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీల సేవలు బేషుగ్గా నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు ఆటలాడే సమయంలోను, రాత్రి వేళల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజన తదితర సౌకర్యాల కల్పనలో సీనియర్ ప్రిన్సిపల్స్ , అధ్యాపక ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలను జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూప రాణి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు.ప్రధానంగా కమిటీలలో లక్ష్మి, దేవకి, ఆర్ నాగలక్ష్మి ,బొక్క నాగేశ్వరరావు,రంగారావు, ఐనాల సైదులు, పుల్లారెడ్డి, మారోజు రమేష్, రాజేశ్వర్, పాషా, రిణాదరి, ఆర్.నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

### మెడికల్ క్యాంప్ సేవలు బేష్..

క్రీడా ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు సేవలు బేషుగ్గా ఉన్నాయి. డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో సంక్షేమ గురుకులాల హెల్త్ సూపర్వైజర్స్ ఆటల్లో గాయపడిన విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రథమ చికిత్స చేస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో సిరికొండ పద్మావతి, కోట.నాగలక్ష్మి, గుగులోత్ విజయ తదితరులు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తూ ఎప్పటికప్పుడు వారిలో ధైర్యాన్ని నూరిపోస్తున్నారు. హెల్త్ సూపర్వైజర్స్ తో పాటుగా బ్రాహ్మణపల్లి సబ్ సెంటర్ నుండి ఆశా వర్కర్స్ లిల్లీ పుష్ప లు వారి సేవలను వినియోగిస్తున్నారు.

## కలెక్టర్ పై దాడికి నల్ల బ్యాడ్జీలతో నిరసన



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 12(అక్షరం న్యూస్):
వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడిని భీమదేవరపల్లి మండల అధికార యంత్రాంగం ఖండించింది. అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది భోజన విరామ సమయంలో సూపరిండెంట్ అనురాధ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు భద్రత కల్పించాలని కోరారు. ఇటువంటి ఘటన వల్ల అభద్రతా భావన కలుగుతుందని, దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ నివేదిత, జూనియర్ అసిస్టెంట్ షౌకద్, టైపిస్ట్ జమున, ఆఫీస్ సబార్డినెంట్స్ మాదుగుల రాజమౌళి, శ్రీకాంత్, అరుణ్ కుమార్ ఉన్నారు.

## 16న ముల్కనూర్ లో జాబ్ మేళా




హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 12(అక్షరం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ రైతు వేదికలో ఈనెల 16 న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్. వీరేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దుబాయిలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో 2225 ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్లు నిర్వహించనున్నారు. ఈనెల 16న ముల్కనూర్ రైతు వేదికలో ఉదయం 10 గంటలకు ఆసక్తిగల నిరుద్యోగులు పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఓర్సు గురువమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)
వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి మాజీ ఉప సర్పంచ్ ఓర్సు నర్సింహారావు మాతృమూర్తి గురువమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గురువమ్మ మృతి వార్తను బీఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఫోన్ ద్వారా నామకు తెలియజేయగా, నామ మృతురాలి కుమారుడితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నామ ఓర్సు నర్సింహారావు, కృష్ణ తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన తుంబూరి దయాకర్ రెడ్డి



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)
నేలకొండపల్లి మండలం " రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన "తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ ,కొడాలి గోవిందా రావు, కోర్లకుంటా నాగేశ్వరరావు, కుక్కల హన్మంతరావు,బచ్చలకూర నాగరాజు, మరియు రాజేశ్వరపురం గ్రామం ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు



హనుమకొండ/భీమదేవరపల్లి/ నవంబర్ 12(అక్షరం న్యూస్):
బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భీమదేవరపల్లి మండలం వంగర క్రాస్ రోడ్ సమీపంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ (మంగళపల్లి) గ్రామానికి చెందిన ఎర్రబొజ్జు కుమారస్వామి ముల్కనూర్ నుంచి బైక్ పై స్వగ్రామానికి వెళ్తున్నాడు. వంగర క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండడం చూసి బైక్ ను అతివేగంగా నడపడం వల్ల అదుపుతప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో కుమారస్వామి కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు క్షతగాత్రుడిని ముల్కనూర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

## సత్తుపల్లి నియోజకవర్గంలోతల్లాడ మండల సభ్యత్వ సేకరణలో ప్రథమ...

### నరేంద్ర మోడీ పాలన వలే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజాపా పాలన వస్తుంది...నియోజకవర్గ ఇన్చార్జి భాస్కర్ ని వీరంరాజు



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)
భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లాడ లో మండల శాఖ అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గ ఇన్చార్జి భాస్కర్ ని వీరంరాజు పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మండలంలో అన్ని బూతుల అధ్యక్షులు నియామకం జరుగుతుందని బూతు స్థాయిలో పార్టీని మరింత శక్తివంతం చేస్తున్నామని అన్నారు. ఆ తర్వాత మండల అధ్యక్షులు ఎంపిక జరుగుతుందని తెలిపారు.

తల్లాడ మండలంలో ఘనంగా సభ్యత్వ సేకరణ జరిగిందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ మండల సభ్యత్వ సేకరణలో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. సభ్యత్వం గ్రామీణ ప్రాంతాలలో యువత మహిళలు రైతులు రైతు కూలీలు స్వచ్ఛందంగా పార్టీలో సభ్యత్వాన్ని తీసుకున్నారని తెలిపారు. బాజాప సభ్యత్వం కావాలని ప్రజలు స్వచ్ఛందంగా తీసుకున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆ పరిస్థితి చూస్తుంటే రేపు రాబోయే స్థానిక సంస్థలలో బిజెపి గెలవటం పక్క అనిపిస్తుందని అన్నారు. అలా దేశంలో బిజెపి నరేంద్ర మోడీ పాలన వలే తెలంగాణలో కూడా భాజాపా పాలన రావాలని ప్రజలు ఆకాంక్షలతో ఉన్నారని అన్నారు.తెలంగాణలో గత ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో నడుస్తున్న ప్రభుత్వం ప్రజలను అపహాస్యం చేసే విధంగా పాలనగా ఉందని అన్నారు రైతులకు వారన్నట్లుగా రైతు రుణమాఫీ జరగలేదు రైతులకు కౌలు రైతులకు రైతు కూలీలకు రైతు భరోసా ఇంతవరకు లేదన్నారు రైతులంటే అంత చిన్నచూపు ఈ ప్రభుత్వానికి అన్నారు. అట్లాగే యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు లక్షలాది ఉద్యోగాలు చేస్తామని ఇవ్వలేదు మహిళలకు ఆర్థిక చేయూత చేస్తానని వికలాంగుల పెన్షన్ పెంచుతామని వృద్ధుల పెన్షన్ పెంచుతామని ఇంతవరకు ఆ ధ్యాసే లేని ప్రభుత్వమని అన్నారు అవి కాకుండా ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న ప్రభుత్వం ఇది అన్నారు. వారు చెప్పినట్లుగా తక్షణమే వారి హామీలన్నీ అమలు చేసి ప్రజా పరిపాలనగా నిరూపించాలని తెలిపారు సత్తుపల్లి నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ ధాన్యం అక్కడ పేరుకు పోయాయని అన్నారు నిబంధనలుపేరుతో కొనుగోలు జాప్యం చేస్తున్నారని అన్నారు. వాతావరణ అనుకూలత లేని దృశ్య రైతులకు రక్షించేందుకు తేమశాతం నిబంధనలను పక్కనపెట్టి రైతుల ధాన్యం తక్షణమే కల్లాలలో లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. అన్ని రకాల వడ్లకు వారు అన్నట్లుగా 500 రూపాయలు కొనుగోలుతో పాటే బోనస్సు కూడా జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్ల నాగులు, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ సంగీతం సాయిచంద్ మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు కార్యదర్శి రాయల రమేష్ పెరిక కిరణ్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో జోరుగా జోనల్ గేమ్స్...






ఖమ్మం /వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో జరుగుతున్న 10 జోనల్ స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ లో రెండవ రోజు పోటీలు జోరుగా కొనసాగాయి.జోనల్ స్పోర్ట్స్ మీట్-2024 రెండవ రోజు అథ్లెటిక్స్ పోటీల విజేతలు వీరే..

అండర్ 14 విభాగంలో..

షాట్ పట్ లో.. ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు పి.కీర్తి (నేలకొండపల్లి) టి.ఉమారాణి (అడవిమల్లెల), పి.సిపుర(ఇల్లందు)లాంగ్ జంప్.. ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా జి.మంజుని (కల్లూరు) వి.వైష్ణవి (ఇల్లందు )జి.శ్రీహర్షిని(ఇల్లందు)

అండర్ 17 విభాగంలో...

షాట్ పట్ లో.. ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు ఎం. నిహర్షిత (భద్రాచలం) బి.ప్రవచన (ఇల్లందు), కె.స్రవంతి(భద్రాచలం)

లాంగ్ జంప్.. ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా సి.హెచ్ వినీల (ఇల్లందు) కె.స్రవంతి (భద్రాచలం )డి. సాగరిక (టేకులపల్లి)

అండర్ 19 విభాగంలో..షాట్ పట్ లో ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి. అన్సిత కల్లూరు పి.నేహా (పాల్వంచ) వి. పవిత్ర (కూసుమంచి)

లాంగ్ జంప్ లో.. యన్.సరిత( ఇల్లందు)యస్.గ్లోరి (టేకులపల్లి ) డి.పూజశ్రీ (ముల్కలపల్లి) విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు లో నిలిచారు.

అండర్ 17 విభాగంలో..

3000 మీటర్స్ పరుగు పందెం..ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు వరుసగా టి. మానస (ఇల్లందు) అక్వీల సాయిశ్రీ (ముల్కలపల్లి)కె.స్రవంతి (భద్రాచలం)

అండర్ 19 విభాగంలో..3000 మీటర్స్ పరుగు పందెం..ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా ఎన్. భావన (ములకలపల్లి) జి. పూజిత శ్రీ (అంబేద్కర్ కాలేజ్ ఖమ్మం) పి. సంధ్య (ఎర్రుపాలెం)వీరికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ ప్రిన్సిపాల్స్ బహుమతులు ప్రధానం చేశారు..

# విశ్రాంత ఉద్యోగులూ...... తరచూ స్నేహితులను కలవండి.....

**విశ్రాంత పోలీసు అధికారుల ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ...**



ఖమ్మం/తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ లో మంగళవారం జరిగిన విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఉచిత వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు చేసి వైద్యం అందించిన అనంతరం, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల గుండె పదిలంగా ఉండాలంటే రోజుకు కనీసం అరగంట పాటు నడక సాధన చేయాలని, నడవలేని వారు యోగా చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం ఇంట్లో ఖాళీగా కూర్చోకుండా ఏదైనా వ్యాపకం పెట్టుకోవాలని, క్రియాశీలకంగా చురుకుగా ఉండాలని, రోజుకు కనీసం ఏడు గంటలు నిద్రపోవాలని ముఖ్యంగా తరచుగా స్నేహితులను కలవాలని అప్పుడే మీ గుండె పదిలంగా ఉంటుందని సూచించారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణ, రుద్ర వెంకటనారాయణలు డాక్టర్ హర్ష తేజను ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేసినారు. సంఘం ఉపాధ్యక్షులు కే సంజీవరావు సూరబోయిన కృష్ణ, కే ప్రసాద్ రావు, ఎన్ వి జి కే ప్రసాద్ ఎన్ కృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ వేణు



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 11(అక్షరం న్యూస్) ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు ఆలయానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు అనంతరం ప్రధాన అర్చకుల చే స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం అడిషనల్ కలెక్టర్ కి మరియు డిఎస్ఓ కు తాసిల్దార్ బి యాకన్నకు ఆలయ ఈవో బి సదయ్య శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు**

## విజయ్ శేఖర్ రాజు దశధిన కర్మకు హాజరై..ఘన నివాళి అర్పించిన.. జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను



ఖమ్మం/ వైరా నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఏఎన్ ఎం ప్రభామని భర్త ఆరే విజయ్ శేఖర్ రాజు ఇటివల అనారోగ్యం తో మృతి చెందారు. వారి దశధిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ శేఖర రాజు మరణం వారి కుటుంబానికి తీరని లోటని బార్య బర్త లు ఇద్దరు ప్రతి రోజూ బైక్ మీద పెద్ద మునగాల ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే వారని అందరితో చాలా కలివిడిగా వుండే వారని వారీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ ప్రభువునీ ప్రార్ధిస్తున్నాను అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్యసేక అధ్యక్షులు పిట్టల వేంకటేశ్వర్లు, పర్సా శ్రీను, వెంకన్న, కిరణ్, కృష్ణ, ఉపేందర్ ,చిలుకూరు తధితరులు పాల్గొన్నారు.

## పజావాణి ఫిర్యాదుకు స్పందించిన అధికారులు

**పెద్ద చెరువు తూము ను పరిశీలించిన జిల్లా, అధికారుల బృందం**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -12(అక్షరం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లో ఉన్నటువంటి పెద్ద చెరువు వర్షాలకు నిండు కుండల మారింది అని చెరువు కు ఉన్న తూము లికేజిల వలన నీరు వృధా గా పోతుందిఅని,దాన్ని మరమ్మత్తులు చేపట్టియాసంగి పంట కు ఆయకట్టు రైతులకు నీరు అందించాలని సోమవారం రైతులు ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అదేశించడం తో మంగళవారం రోజున నీటి పారుదల శాఖ అధికారులు తూము ను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం కాలంలో లీకేజీ ఏర్పడిందని. తెలిపారు. మరమ్మత్తుల కోసం ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు చేసి నివేదిక అందచేచేశామని అంతే కాకుండా పాత తోము కాలువ ఆర్ అండ్ బి అధికారులు పూర్తిగా పూడ్చి వేశారని దానిని కూడా వారితో మాట్లాడి పునరుద్ధరిస్తామని తెలిపారు 450 ఎకరాల ఆయకట్టు ఉన్న కాలువ కు ఉన్న అడ్డంకులను తొలగిస్తామని తెలిపారు పరిశీలించిన వారిలోజిల్లా నీటి ఈ పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమరేందర్ రెడ్డి డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్ ఏ ఈ వంశీ కృష్ణ. వర్క్ ఇన్స్పెక్టర్ రాజయ్య, రైతులు దేవరములు బాల్ నర్సు తదితరులు ఉన్నారు

# జెన్పాక్ట్‌కు ఎంపికైన 36 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు..





ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ జెన్పాక్ట్ కు తమ కళాశాల నుండి 36 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, లేఆఫ్ ల పేరుతో ఉద్యోగస్తులను తొలగిస్తున్న ఈ తరుణంలో కూడా తమ కళాశాల విద్యార్థులు చివరి సంవత్సరం మిగిలి ఉండగానే ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు.తెలంగాణా అకాడమీ ఫర్ సిల్క్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు జెన్పాక్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలో 36 మంది విద్యార్థులు తదుపరి రౌండ్కు ఎంపిక అయినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. కంటెంట్ మోడరేటర్ ఉద్యోగానికి గాను తదుపరి ఎంపిక వరంగల్ నిర్వహిస్తారని, చివరి దశలో ప్రతిభ చూపిన వారికి నెలకు 15,000 రూపాయలు అందుతాయని వారు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు.అర్హత సాధించిన విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కళాశాల నుండి విద్యార్థులు ఉద్యోగాలతో బైటికి వెళ్ళేలా ప్రణాళికలు రచించామని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగం అనే ధ్యేయంగా పని చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఖమ్మం జిల్లా రిలేషన్ షిప్ ఆఫీసర్ పి. దినేష్, జెన్పాక్ట్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూట్మెంట్ టి. సామ్ సంగ్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా"యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటిలో వరుస విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ జరిపించాలి.

**చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి...**

**సి.ఎం. సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన హామీలను అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్...**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం: బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు..ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ.మాట్లాడుతూ...ఈ విద్యాసంవత్సరం నుండి బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకుండా పూర్తిస్థాయి వైస్ ఛాన్సలర్ ని నియమించకుండా ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు నాణ్యమైన భోజనం అందించకుండా,కాంట్రాక్టర్లు ఎది ఇస్తే అదే తినేలాగా, చదువులలోనూ వసతులు కల్పించకుండా,నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా విద్యార్థులు ఆందోళన బాట పట్టిన ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సందర్భంలో విద్యార్థులు ఆందోళన దగ్గరకు గోడ దూకి మరి లోపలికి వెళ్ళి మేం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు.కానీ ఇప్పటి వరకు ఈ సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిష్కారం చేయలేదని చెప్పారు.తక్షణమే రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి,నిధులు ఇచ్చి బాసర ట్రిపుల్ ఐటిని అభివృద్ధి చేయాలని ఏఐఎస్ఎఫ్ కోరుతుంది.ఆర్మూర్ విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, వారి కుటుంబానికి న్యాయం చేసి బాసర ట్రిపుల్ ఐటీలో పూర్తిస్థాయిఏఐఎస్ఎ వైస్ ఛాన్సర్ ను నియమించి తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది.

## హైనా దాడిలో లేగ దూడ మృతి



కరీంనగర్ చిగురుమామిడి నవంబర్ 12 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం నవాబుపేటలో సోమవారం లేగదూడ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.రైతు పోతరవేని సంపత్ తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు లాగా సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమత్తం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళి చూడగా పశువుల పాకలో లేగదూడ మృతి చెంది ఉండడం గమనించిన రైతు సంపత్ వెంటనే చిగురుమామిడి మండల వెటర్నరీ డాక్టర్ విజయ్ భాస్కర్ కు,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శేఖర్ కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని లేగ దూడ మృతి చెందిన స్థలాన్ని పరిశీలించారు,హైనా దాడి చేయగా దూడ మృతి చెందినట్లు తెలిపారు.కాగా మృతి చెందిన లేగ దూడ సుమారుగా 20 నుండి 30 0వేలరూపాయలుఉంటుందని,తమకు జీవనాధారం అయిన లేగదూడ మృతి చెందడం పట్ల రైతు సంపత్ కన్నీరు మున్నీరుగా విలపించారు.ప్రభుత్వం నష్టపోయిన రైతు సంపత్ ను ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

# విధులకు ఆటంకపరిచిన వ్యక్తి పై కేసు నమోదు

కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్12(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన బురికి సంతోష్ (30) అనే అతడు, సోమవారం రాత్రి ముక్కెర రమేష్ అను అతన్ని తన ఇంటి ముందు బూతులు తిట్టుచూ, కొట్టుతుండగా,100 కి డయల్ చేయగా, బ్లూ కోర్ట్ సిబ్బంది, సంఘటన స్థలానికి వెళ్లగా, పోలీస్ అధికారులు నానా బూతులు, పోలీసులపై దురుసుగా ప్రవర్తించినందుకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై బి. రాజేష్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఆరుగురు అరెస్ట్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 13 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం: పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఆరుగురితో పాటు మూడు సెల్ ఫోన్లు, మూడు బైకులు రు.2350 స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన పిండిప్రోలు గ్రామ శివారులో పప్పులు ఉపేందర్ నర్సరీ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు పేకాట ఆడుతు న్నారనే పక్కా సమాచారంతో తిరుమలాయపాలెం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఆరుగురితో పాటు మూడు సెల్ ఫోన్లు, మూడు బైకులు రూ.2350 ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి..



కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు..

ధాన్య కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు..

ఖమ్మం / తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ధాన్య కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు, ఎంపిడిఓ లతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు.మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డు రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు, పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని, తేమ శాతం, తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. %ూవ్‌ఱజఱ%ఎ% కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు .... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలి..
- ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి..
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



ఖమ్మం /తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు.

రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని, తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ అమ్మవారిని తీసుకరావడం పాండవుల లంకకి పుట్టిన ఇల్లు..



పాండవ లొంకలోకి చేరి మూడు రోజులు ఇక్కడే బస చేస్తారు. కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా,నవంబర్ 12 అక్షరం న్యూస్: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి జాఫర్ ఖాన్ పేట సరిహద్దులో రామగిరి కిలాకు ఆనుకొని ఉన్న పాండవ లంకకు పర్యాటకుల తాకిడి పెరిగింది. పాండవులు వనవాస సమయంలో లొంకలో కొన్ని రోజులు గడిపినట్లు గుట్ట పైన ఎాండ్వులు ఉన్నాయి.మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ వర్గంలోని చెన్నూరు గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు లక్ష్మీ అమ్మవారిని మరియు గోపాల కృష్ణ యొక్క బామ్మర్దులుగా భావించే పాండవులను తీసుకొని 5 రోజుల ప్రయాణం అనంతరం వెన్నంపల్లి గ్రామంలోని పాండవుల లంకలోకి చేరుకొని 3 రోజులు ఇక్కడే బస చేస్తారు. పాండవ లంకలోని శివపార్వతులు, లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి సరస్వతి అమ్మవారిని గణపతి దేవుని మరియు ఇతర దేవత మూర్తులను అలాగే పంచ పాండవులను పూజిస్తారు. ఇక్కడ అన్ని దేవతలు ఉండడం విశేషం ఈ పాండవ లంకలో శ్రావణమాసం, కార్తీక మాసం, మరియు శివరాత్రి రోజున జరుగుతాయి ఇట్టి జాతరకు 30 గ్రామాల ప్రజలు హాజరవుతారు. ఈ జాతరలో పట్నాలు పూజలు ఆటపాటలు రాత్రి పగలు చేస్తారు.

ఈ జాతర చివరన రోజున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.అయితే ప్రాంతానికి వెళ్లే ఎందుకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ జలపాతం వద్దకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు. అయితే కొండపై వివిధ రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి. ఆయుర్వేద ఆకులన్నీ నీటిలో కలిసి ఔషధంగా మారుతోంది. దీంతో అన్ని రకాల రోగాల నుంచి విముక్తి లభిస్తుందని స్థానికులు నమ్ముతారు. ఇక్కడ రామ సీత లక్ష్మణుడు మరియు పంచ పాండవు పూజించిన చాలా మహిమగల శివలింగం మరియు శివుని పానమట్టం ఆకారంలో ఉండే శివుని స్నానగుండం ఉండడం అలాగే అన్ని దేవతలు మూర్తులు ఉండడం విశేషం ఇక్కడ ఉన్న దేవతల మూర్తులు శివపార్వతులు గణపతి లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి రామలక్ష్మణుడు సీతాదేవి సరస్వతి అమ్మవారు పంచ పాండవుల ఉండడం విశేషం ఇది 30 కంటే పైగా గ్రామాల నుండి లక్ష్మీ అమ్మవారిని తీసుకొని రావడం ఈ పాండవుల లంక వారికి పుట్టిన ఇల్లు గా ఉండడం మరొక విశేషం

## పొలం బాటలో విద్యుత్ అధికారులు




పెద్దపల్లి టౌన్ నవంబర్ 12 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం లో మంగళవారం రోజున విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం వినియోగదారులతో మాట్లాడుతూ గ్రామం లో విద్యుత్ సమస్యలు ఉన్నాయా అని రైతులతో మాట్లాడుతూ వివరాలు తెల్సుకున్నారు ఏ సమస్యలు లేవని విద్యుత్ సిబ్బంది ఏ సమయంలో నైనా వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నారని రాత్రి సమయంలో కూడా లైన్ లలో ట్రాన్స్ఫార్మర్ ర్ ల గాని సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి విద్యుత్ పునరుద్ధరిస్తున్నారని రైతులు తెలిపారు రైతులు వారి పొలాల వద్ద స్టారర్ల ఫ్యూజులు స్టారర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు మోటర్ లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే విద్యుత్ సిబ్బందికి మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు రైతులు లోవోల్టేజి సమస్య రాకుండా కెపాసిటర్లు బిగించుకోవాలని టిజిఎన్పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం అన్నారు కెపాసిటర్ మోటార్లకు ఉంటె మోటార్ మన్నికగా ఎక్కువ కలం పనిచేస్తాయని లో వోల్టాజి సమస్యలు కూడా ఉండవని తెలిపారు వంగిన స్థంబాలు లూస్ లైన్లు పాడైన ఐరన్ స్తంబాలు లో వోల్టాజ్ సమస్యలు ఉన్న సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కి గాని విద్యుత్ సిబ్బందికి గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు పొలాల చుట్టు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని తద్వారా రైతులు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికా కుండా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనంతో పాటు పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బి.రవి రవిచందర్ ఏఈ మరియు సెక్షన్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు....



రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నెల రోజులలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పెండింగ్ భూ సమస్యలు, కేసుల పరిష్కారానికి చర్యలు..ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మెరుగైన విద్య అందే దిశగా పటిష్ట చర్యలు..

విద్యార్థుల సంక్షేమానికి ప్రయోగాత్మక చర్యలు చేపట్టిన కలెక్టర్ కు అభినందనలు.

ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్, సి.పి...

ఖమ్మం /తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, కమీషన్ గౌరవ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రీ, పోస్టు మెట్రిక్ రెసిడెన్షియల్ హాస్టల్స్, ఇందిరా మహిళా శక్తి, కార్పొరేషన్ రుణాలు దళిత బంధు, పెండింగ్ భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల నమోదు వంటి వివిధ అంశాలను అధికారులు కమీషన్ కు వివరించారు.

ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉన్న వివిధ రకాల సమస్యలను సంబంధిత వర్గాల ప్రజలు కమీషన్ చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు.

ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, పెండింగ్ ఎస్సీ, ఎస్టీ రెవెన్యూ భూ సంబంధిత కేసుల పరిష్కారానికి అవసరమైన నివేదికలు తెప్పించుకోవాలని, మొత్తం పెండింగ్ దరఖాస్తులను నెల రోజుల వ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

అంగన్వాడి కేంద్రాలలో అధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు వెళ్తారని, ఇక్కడ అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. పథకం క్రింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాలకు 5 నుంచి 10 కోట్ల వరకు నిధులు పెట్టి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక తయారు చేస్తుందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ అద్దె భవనాల్లో ఉన్న 300 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయించుకోవాలని, డిసెంబర్ నెలలో ప్రారంభించి మార్చి నాటికి పనులు పూర్తి చేసే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కమీషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు.

ఖమ్మం జిల్లాలో విద్యార్థుల సంక్షేమం దిశగా ఆలోచించి కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు, మధ్యాహ్న భోజన నాణ్యత పెంపు, ఆంగ్ల పరిజ్ఞానం పెంపుకు చర్యలు వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్న కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కిచెన్ గార్డెన్, జిల్లా అధికారుల పాఠశాలల తనిఖీ వంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉండే పంచాయతీ కార్మికులకు భీమా కల్పించడం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభ్యున్నతి ఆలోచనలతో శాంతియుత వాతావరణంలో ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు.

కేసులు రిజిస్టర్ చేయడంలో ఎక్కడ అలసత్వం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం సుమారుగా 80 నుంచి 90 కేసులు వస్తున్నాయని, వీటిని విచారించి సకాలంలో ఛార్జీ షిట్ నమోదు చేస్తున్నామని తెలిపారు. కేసులలో ఆధారాలు పకడ్బందీగా నమోదు చేస్తూ నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టామని తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, ఏ.సి.పిలు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ భౌతిక గాయానికి నివాళులు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 12

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న ఏల్వాక శారద 35 సంవత్సరాలు మృతి చెందడంతో విషయం తెలుసుకొని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామానికి చేరుకొని భౌతిక గాయానికి నీ వల్ల అర్పించి కుటుంబ సభ్యులు ఓదార్చిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మృతి పట్ల పలువురు అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై అంత్యక్రియలు నిర్వహించారు అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి మృతి పాత పడడం అందర్నీ కలిసి వేసింది అంత్యక్రియ కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు

## గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి..... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం

గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ..

87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు..

గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పరీక్షా నిర్వహణ విధుల అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాల ప్రకారం నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అన్నారు. పరీక్ష ముందు రోజు, పరీక్ష రోజు పరీక్ష నిర్వహణ విధుల అధికారులు చేయవలసిన పనులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచనల ప్రకారం ఖమ్మంలోని విజయ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ప్రిన్సిపాల్ లను రీజనల్ కో ఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి ప్రభుత్వ వైద్య కళాశాల ఓల్డ్ ట్రెజరీ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందని అన్నారు. ప్రతి 3 నుంచి 5 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపీడీవోలను జాయింట్ రూట్ అధికారులుగా నియమించామని అన్నారు.

ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులుగా నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పరీక్షల కోఆర్డినేటర్లు కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 12 అక్షరం న్యూస్: మండలంలోని ఆరేపల్లె గ్రామంలో ఇటీవల మరణించిన గోరుపాటి మల్లయ్య కుటుంబాన్ని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి పరామర్శించడం జరిగింది. ఇందులో గారిడే చందర్ రావు, గోరుపాటి శ్రీనివాస్, సాకర్ మాన్ భాస్కర్,మాధవరావు, పోతరవేన సంపత్, కందుల ప్రశాంత్,తదితరుల ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609